published from Eluru

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ఆరాధన మహోత్సవంలో వీర బ్రహ్మేంద్ర స్వామి మరియు జగన్మాత ఈశ్వరిదేవి గుడి ఉత్సవం లోపలి పేజీలో

ఏలూరు Eluru

సంపుటి:01 సంచిక:126 గురువారం మే 08, 2025 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :8 వెల:రూ 3/-

Vol.No.01 Issue No. 126 Thursday 08 May 2025 Editor: Ankireddypalle Ramamohan Reddy Pages 8 Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




## అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం

### -లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శం

### -రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్ తో పహల్గాం ఉగ్రదాడిలో టూరిస్టులను అత్యంత కిరాతకంగా చంపిన వారికి గట్టి సమాధానమిచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మన అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టామని, సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత జాగరూకతతో ఈ దాడులు నిర్వహించామని చెప్పారు. మన సైనికులు అద్భుత పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. 6 రాష్ట్రలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చేపట్టిన 50 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసుకుని సాయుధ బలగాలు విజయవంతంగా ఈ ఆపరేషన్ నిర్వహించారని అభినందించారు. పహల్గాంలో ఉగ్రవాదులు 25 మంది టూరిస్టులు, ఒక కశ్మీర్ పోనీ రైడ్ ఆపరేటర్‌ను అత్యంత పాశవికంగా హత్య చేశారని, ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులపై దాడి చేసే హక్కును భారత్ సమర్ధవంతంగా ఉపయోగించుకుందని రాజ్‌నాథ్ చెప్పారు.

మిగతా 2లో

## ఇది గర్వించే సమయం... ఆపరేషన్ సింధూర్‌పై మోదీ

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా పాక్‌లోని ఉగ్రస్థావరాలు టార్గెట్‌గా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన క్యాబినెట్ సహచరులతో సమావేశమయ్యారు. ''ఇది మనమంతా గర్వించదగిన సమయం'' అని అభివర్ణించారు. సాయుధ బలగాలు కచ్చితమైన లక్ష్యాలపై దాడులు జరిపారంటూ ప్రశంసించారు. పాకిస్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి పంజాబ్ ప్రావిన్స్‌లో 4 చోట్ల, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 చోట్లు సాయుధ బలగాలు దాడులు జరిపిన తీరును ఆయన వివరించారు. భారత బలగాలు కచ్చితమైన లక్ష్యాలు ఛేదించడం మనమంతా గర్వించదగని విషయం



అని మోదీ చెప్పగానే క్యాబినెట్ సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేసారు. ఆపరేషన్ వ్యూహాత్మకంగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరక్కుండా కచ్చితంగా అమలు చేశారని, ప్రతీకారదాడులు విజయవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. ముందస్తుగానే సమగ్రమైన సన్నాహకాలు చేసుకుని తూచ తప్పకుండా మిషన్ నిర్వహించిందన్నారు. ఆర్మీ ప్రశంసనీయమైన పాత్ర నిర్వహించిందని మోదీ ప్రశంసించారు. యావద్దేశం మన వైపు చూస్తోందని, ఆర్మీ మనకు గర్వకారణంగా నిలిచిందని అన్నారు.ఏప్రిల్ 22న హహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని ముందుకు నడిపించిన మోదీ సారథ్యాన్ని మంత్రులంతా ఈ సందర్భంగా ప్రశంసించారు. కాగా, ఆపరే షన్ సింధూర్ నిర్వహించిన తీరు, పరిణామాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రధానమంత్రి నరేంద్రమోదీ కలుసుకున్నారు.

## రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్

-శిక్షణతో ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్యం పెంపు

-ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్

-పాపులేషన్ మేనేజ్మెంట్‌పై త్వరలో ప్రత్యేక పాలసీ

-ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

-ఆపరేషన్ సిందూర్‌పై సమావేశంలో చర్చ...

భారత సైన్యం చర్యకు అభినందనలు

-ప్రధాని మోదీ విదేశాంగ విధానం అద్భుతం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రభుత్వ సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గ్రామస్థాయి ఉద్యోగి నుంచి సెక్రటరీ వరకు ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు... కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు కెపాసిటీ బిల్డింగ్ జరగాలి అన్నారు.

మిగతా 2లో

## దేశవ్యాప్తంగా 'హై అలర్ట్'

### అమిత్ షా ఎమర్జెన్సీ మీటింగ్!

2



## చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు 'ఆపరేషన్ సిందూర్' కొనసాగాలి

*పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారత్ దీటైన జవాబు చెప్పింది

*ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి యావత్ జాతి మద్దతిస్తుంది

*క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలి

*సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెట్టవద్దు

*భారత సైన్యాన్ని కించపరచినా... దేశ సమగ్రతకు విఘాతం కలిగేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు

*కాంగ్రెస్ లో కొందరు నాయకులు తమ వైఖరిని మార్చుకుంటే మంచిది

*హైదరాబాద్ లో

మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

'భారతదేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి, పహల్గాంలో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రవాద దాడిని ప్రతి ఒక్కరం చూసాము. ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురు చూసింది.



మిగతా 2లో

## ఉద్రిక్తతలను పెంచే ఉద్దేశం మాకు లేదు

- పాక్ అలా చేస్తే మాత్రం ఊరుకోం: అజిత్ ఢోబాల్

-అమెరికా సహా పలు దేశాల ఎన్ఎస్ఏలతో మాట్లాడిన అజిత్ ఢోబాల్

- దాడుల వివరాలు వెల్లడి



న్యూఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఇండియన్ ఆర్మీ జరిపిన దాడులు గురించి భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా, చైనా, యూకే, యూఏఈ సహా పలు దేశాల ఎన్ఎస్ఏలకు వివరించారు. ఉగ్రవాద స్థావరాల మౌళిక సదుపాయాలపై మెరుపు దాడులు జరిపిన వెంటనే ఆయా దేశాల ఎస్ఎస్ఏలతో మాట్లాడి వారి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి.అమెరికా ఎన్ఎస్ఏ, యూకే, సౌదీ అరేబియా, యూఏఈ, జపాన్ దేశాల జాతీయ భద్రతా సలహాదారులు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, రష్యా, ఫ్రాన్స్ దేశాల ప్రతినిధులతో ఢోబాల్ మాట్లాడారు. ఈ క్రమంలో ఉగ్రస్థావరాలపై దాడులు, అమలు విధానం గురించి వారికి వివరించారు. అయితే, ఉద్రిక్తతలను పెంచే ఉద్దేశం మాత్రం తమకు లేదని తెలిపారు. పరిస్థితులను తీవ్రతరం చేసేలా పాక్ వ్యవహరిస్తే భారత్ నుంచి ప్రతిస్పందన మరింత గట్టిగా ఉంటుందని వెల్లడించారు.

మిగతా 2లో

## భారత ఆర్మీకి మా పూర్తి మద్దతు : కాంగ్రెస్ చీఫ్ ఖర్గే



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో భారత భద్రతా దళాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మిగతా 2లో

## ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై దాడి అనివార్య చర్య

### పార్టీ ముఖ్య నాయకులతో వైయస్ జగన్

2



ప్రజాభూమి

## పలాసలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి పలాస:
పలాస మండలం పరిధిలో మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సెక్షన్ ఇస్తున్న టైలరింగ్ సెక్షన్ శిబిరాన్ని బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు ప్రతి



మహిళా స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగే విధంగా ఓటమి ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది అని తెలిపారు టైలరింగ్ శిక్షణ మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గౌత శిరీష తెలియజేశారు

# అమాయక పౌరులను చంపిన వారినే మట్టుబెట్టాం

మొదటిపేజీ తరువాయి
భారత సాయుధ బలగాలు చరిత్రను తిరగరాశాయని అన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. రామాయణంలో రావణాసురుడు సీతమ్మ వారిని నిర్బంధించిన అశోకవనాన్ని హనుమంతుడు నాశనం చేశాడని, అదే స్ఫూర్తితో భారత్ ప్రతిదాడి జరిపిందని ఉదహరించారు. ''మన అమాయక పౌరులను ఎవరైతే చంపారో వారిని మాత్రమే మనం చంపాం'' అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.''ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మన బలగాలు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ధ్వంసం చేశాయి. గట్టి బదులిచ్చాయి. కచ్చితమైన ప్రణాళికతో ఇదంతా చేశాం. ఉగ్రవాదుల నైతికస్థైరాన్ని దెబ్బతీశాం. ఈ దాడులను ఉగ్రవాద శిబిరాలు, మౌలిక వసులకే పరిమితం చేశాం. మన సాయుధ బలగాల ధైర్యసాహసాలకు సెల్యూట్ చేస్తున్నాను'' అని రాజ్‌నాథ్ అన్నారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యత..సరిహద్దుల్లో మౌలికవసతులు మెరుగుపరిచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో అనేక దేశాల సంస్కృతులు కనిపిస్తాయని, భారత సంస్కృతి కూడా అనేక దేశాల్లో విస్తరించి ఉన్నదని చెప్పారు. వేల సంవత్సరాలుగా అనేక దేశాలతో మైత్రీభావంతో ఉన్నామని, భారత్‌కు వివిధ మార్గాల్లో అరబ్బులు, యూరోపియన్లు వచ్చారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా మౌలిక వసతులు పెంచేందుకు కట్టుబడి ఉన్నామని మరోసారి మంత్రి స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా 'హై అలర్ట్'

న్యూఢిల్లీ:పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం విరుచుకుపడిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా బలగాలు, పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తగా దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీగా మోహ రించాయి. పంజాబ్, రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. పోలీసులు, రక్షణ శాఖ వర్గాలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ప్రజలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని యూపీ డీజీపీ సూచించారు.సురక్షిత ప్రాంతాలకు తరలింపు..మరోవైపు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు. సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు, బంకర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జమ్మూలోని భారత సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. సీఎం ఒమర్ అబ్దుల్లాతో కశ్మీర్‌లో పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సరిహ ద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని భద్రతా చర్యలు కల్పించాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.

ఎమర్జెన్సీ మీటింగ్..అటు 'ఆపరేషన్ సిందూర్ ' నేపథ్యంలో పాక్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అత్యవసరంగా సమావేశమయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన భేటీలో జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్ సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు పాల్గొన్నారు. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో 'ఆపరేషన్ సిందూర్', అనంతర పరిణామాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. దేశంలో అంతర్గత భద్రతను సమీక్షించిన అమిత్ షా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతర నిఘా అవసరమని పేర్కొన్నారు.

# భారత ఆర్మీకి మా పూర్తి మద్దతు : కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

మొదటిపేజీ తరువాయి
'ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత దళాలను చూసి గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. 'ప్రభుత్వం చేపట్టిన చర్యలపై చర్చించేందుకు మా పార్టీ అత్యవసరంగా సమావేశమైంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో మన సాయుధ దళాలు తీసుకున్న సాహసోపేత నిర్ణయం పట్ల గర్విస్తున్నాం. సైనికుల దృఢ సంకల్పం, దేశ భక్తికి మేం సెల్యూట్ చేస్తున్నాం' అని సమావేశం అనంతరం ఖర్గే అన్నారు.ఈ దాడిపై రాహుల్ గాంధీ కూడా స్పందించారు. ఆర్మీ బలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్‌పై ఈ సమావేశంలో చర్చించాము. మన సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తి మద్దతు ఉంటుంది' అని రాహుల్ అన్నారు.ఆపరేషన్ సిందూర్ పేరిట ఉగ్ర స్థావరాలపై దాడి జరిపిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్‌లో ఈ సమావేశానికి వేదిక కానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడి అనంతరం ఏప్రిల్ 24న కూడా కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించింది.కాగా, ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసింది. ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. క్షిపణులతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి.

# ఉద్రిక్తతలను పెంచే ఉద్దేశం మాకు లేదు

మొదటిపేజీ తరువాయి
దాడులపై మాట్లాడిన రుబియో..అటు భారత్, పాకిస్థాన్ జాతీయ భద్రతా సలహాదారులతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో మంగళవారం మాట్లాడారు. ఇరు దేశాలు కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచాలని, ఉద్రిక్తతలను నివారించాలని సూచించారు. భారత్, పాక్ మధ్య నెలకొన్న పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

కీలక విషయాలు వెల్లడించిన మిస్త్రీ...పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి అత్యంత అనాగరికతతో కూడుకున్నదని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ తెలిపారు. బాధితులలో ఎక్కువ మందిని తమ కుటుంబ సభ్యుల ముందే తలపై కాల్చి చంపారని స్పష్టం చేశారు.

ముష్కరులు కశ్మీర్‌లో సాధారణ స్థితిని దెబ్బతీసే లక్ష్యంతో ఈ దాడికి పాల్పడ్డారని అన్నారు. అందుకే సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టడానికి మంగళవారం అర్ధరాత్రి పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ వైమానిక దాడులు జరిపిందని పేర్కొన్నారు. ఉగ్రవాదుల మౌళిక సదుపాయాలను కూల్చివేయడంపైనే భారత బలగాలు దృష్టి సారించాయని వెల్లడించారు.

రివేంజ్ అటాక్...పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది భారత్. పాకిస్థాన్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది.

ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలే లక్ష్యంగా బలగాలు క్షిపణులు ప్రయోగించాయి. అయితే ఈ దాడుల్లో బవహల్పూర్(జైషే మహ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు సమాచారం.

# రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్

మొదటిపేజీ తరువాయి
'నేను కూడా నిత్యం కెపాసిటీ బిల్డింగ్‌పై దృష్టిపెడతా...కొత్త విషయాలు నేర్చుకుంటా...టెక్నాలజీ గురించి తెలుసుకుంటా...సాంకేతిక ద్వారా పాలనలో ఎటువంటి మార్పులు తేవచ్చు అనేది తెలుసుకుంటా. ప్రతి ఉద్యోగి శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యాలను పొందవచ్చు. ఇది పాలనలో ఫలితాలకు ఎంతో ఉపయోపడుతుంది. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని సిఎం అన్నారు.వచ్చే నెల కల్లా నియోజకవర్గాల విజన్ ప్లాన్ : స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా... నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందించనున్నారు. అలాగే థీమాటిక్ రిపోర్ట్స్ జూన్‌కు, సెక్టోరల్ రోడ్ మ్యాప్ సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు. కీలక పాలసీలైన జీరో పావర్టీ పీ4, పాపులేషన్ మేనేజ్మెంట్ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపులు మే 9తో పూర్తికానున్నాయి. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు నెలకొల్పేందుకు 143 నియోజకవర్గాల్లో స్థలాలు గుర్తించారు. జీరోపావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన జనరల్ బాడీ... దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎంపవర్డ్ టీమ్స్‌తో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.జనాభా సమతుల్యత లక్ష్యం : మరోవైపు జనాభా నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకురానుంది. జనాభా సమతుల్యత అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకువస్తోంది. జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి... వాటి ఆధారంగా పాలసీ తీసుకురానుంది. 'ఆపరేషన్ సిందూర్'కు అభినందనలుసమీక్షా సమావేశంలో ముందుగా 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ జరిగింది. ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులపై సమావేశంలో ముఖ్యమంత్రి ప్రశంసించారు. పహల్గాం దాడికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం గట్టి సమాధానం ఇచ్చిందని సిఎం అన్నారు. భారత్ చర్యకు నేడు ప్రపంచ దేశాలు కూడా మద్దతుగా ఉన్నాయని సిఎం అన్నారు. మోదీ విదేశాంగ విధానం కారణంగానే ప్రపంచ దేశాల మద్దతు లభిస్తోందని చెప్పారు. ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ అమలు చేసిన విధానం అద్భుతంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ప్రధాని మోదీకి, భద్రతా దళాల చర్యలకు మద్దతుగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు 'ఆపరేషన్ సిందూర్' కొనసాగాలి

మొదటిపేజీ తరువాయి
చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆపరేషన్ సిందూర్ ఆగకూడదు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. ఉగ్రవాదంపై పోరాటంలో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి, ఐక్యతను ప్రదర్శించాలన్నారు. దేశంపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు తీవ్రంగా పరిగణించాలని, భారత సైన్యం చర్యలకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ కు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు. పాక్ సైనిక కేంద్రాల జోలికి పోకుండా, సాధారణ పౌరులకు ఇబ్బందులు కలుగకుండా ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం మందుకు సాగడం అభినందనీయం. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజలంతా కట్టబడి ఉండాలి. భారతదేశ ఐక్యతను చాటాలి.

ఉగ్ర దాడులపై బదులివ్వాలని ప్రతీ ఒక్క భారతీయుడు కోరుకున్నాడు ఏప్రిల్ 22వ తేదీన పెహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరిట మారణహోమం సృష్టించారు. 26 మంది పర్యటకులను దారుణంగా చంపేశారు. ఈ ఘటనతో దేశం మొత్తం శోకంలో మునిగిపోయింది. హిందువా? ముస్లిమా? అని అడిగి పర్యాటకులను చంపిన విధానం దారుణం. కలిమా చదవమని హిందువా, ముస్లిమా అని గుర్తించి మరీ చంపారు. ఇలాంటి ఘాతుకానికి దేశం సరైన రీతిలో బదులివ్వాలని ప్రతి ఒక్క భారతీయుడు కోరుకున్నాడు. గత రాత్రి భారత సైన్యం 9 ప్రధాన ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరపడంతో మనం ఆపరేషన్ సిందూర్ ను మొదలుపెట్టాం. 15 నుంచి 200 కిలోమీటర్ల లోపలి వరకు భారత సైన్యం వెళ్లి, ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలపై దాడులు చేసి ధ్వంసం చేయడం ఉగ్రవాదులకు భారత్ ఇచ్చిన జవాబు హర్షణీయం.• ప్రతిసారి సహనం.. సహనం అంటూనే ఉన్నాంకశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రమూకలు కశ్మీరీ పండిట్స్ ని చంపేశారు. అంత్యక్రియలు చేయడానికి శ్మశానానికి తీసుకు వెళ్లిన వారిని కూడా చంపేశారు. హిందువుల మీద దాడి అనాదిగా జరుగుతూనే ఉంది. సరైన సమయంలో సరైన చర్య మోదీ తీసుకున్నారు. మన ఆర్మీ చేపడుతున్న చర్యలకు మద్దతు ఇస్తున్నాం. మేమంతా మీతో ఉన్నాం. ప్రత్యేకించి యుద్ధం సమయంలో పాకిస్థాన్ కి గట్టి పాఠం నేర్పాల్సి ఉంది. గతంలో లుంబినీ పార్క్, గోకుల్ చాట్ తదితర ప్రాంతాల్లో దాడులు జరిగాయి. ఏ ఘటన జరిగినా, ఎలాంటి ఉపద్రవం ఎదురైనా- సహనం, శాంతి అంటూనే ఇంతవరకు తెచ్చుకున్నాం. ఇప్పుడు గట్టిగా గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతానికి ఆపరేషన్ సిందూర్ తిరిగి వీరత్వాన్ని నింపింది.

సెలబ్రిటీలు సైతం బాధ్యతగా వ్యవహరించాలి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణగదొక్కేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. మిలటరీ దళాలు యుద్ధం చేస్తున్నప్పుడు ఎవరూ, ఎక్కడా జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఆ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా పోస్టులు పెట్టవద్దు. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా కుక్కలా మొరగవద్దు. క్లిష్ట సమయంలో మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి. త్రివిధ దళాల పోరాటాన్ని కించపరచేలా, దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా ఎవరు కామెంట్స్ చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ డీజీపీ గారికి సూచించాను" అన్నారు.ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "దేశాన్ని సెలబ్రిటీలు నడిపించడం లేదు. వారే దేశం మొత్తం గొంతుక కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారు కూడా ఈ తరుణంగా బాధ్యతగా దేశ సమగ్రత కాపాడేలా మాట్లాడాలి.పాకిస్థాన్ మీదా ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లిపోవాలి అనే మాట విషయంలో - పాకిస్థాన్ కి అనుకూలంగా మాట్లాడే కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు అని మాత్రమే చెప్పాను. నేను చేసిన వ్యాఖ్యలకు జవాబుదారీతనంగా ఉంటాను. క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి అండగా నిలబడాలి. పాకిస్థాన్ కు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే నేను చెప్పాను. వారు తమ వైఖరి మార్చుకుంటే మంచిదే కదా.. ఇది దేశం మొత్తం చేస్తున్న యుద్ధం. ఇలాంటి సమయంలో పాకిస్థాన్ కి మద్దతుగా మాట్లాడడం తప్పు అని మాత్రమే చెప్పాను. • ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ వరకూ వచ్చాయని గుర్తుంచుకోవాలి ఎవరి పని వారు శ్రద్ధగా, నిబద్ధతతో జాతి ప్రయోజనాల కోసం చేసుకోవాలి. దేశాన్ని ప్రేమించాలి. ఉద్రికత్త పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో సహా అన్ని రాష్ట్రాలూ కేంద్రానికి మద్దతుగా నిలబడతాయి. ఈ రోజు మాక్ డ్రిల్ దేశవ్యాప్తంగా జరుగుతోంది. ఎవరికి వారు బాధ్యతతో మాట్లాడాలి.

సోషల్ మీడియాలో సైతం జాగ్రత్తగా ప్రవర్తించాలి. ఏ మాత్రం ఇష్టానుసారం మాట్లాడినా చట్ట ప్రకారం చర్యలుంటాయి. కేవలం ఇది సరిహద్దుల్లో జరుగుతున్న వ్యవహారం కాదు. ఆంధ్రప్రదేశ్ కు కూడా 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రమాదం ఎటు వైపు నుంచి అయినా మన మీదకు వచ్చే అవకాశం ఉంది. గతంలో ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ తీరం వరకు వచ్చాయంటే దాని అర్థం... మనకు ప్రమాదం అన్ని వైపుల నుంచి పొంచి ఉంది. కాబట్టి ప్రజలంతా నిరంతరం అప్రమత్తంగా ఉండటం ప్రధానం. అందులోనూ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరింత జాగ్రత్త అవసరం'' అన్నారు

# ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై దాడి అనివార్య చర్య

## పార్టీ ముఖ్య నాయకులతో వైయస్ జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటు నియోజకవర్గాల పార్టీ పరిశీలకులు, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.ఈ సమావేశానికి ముందు పార్టీ ముఖ్యనేతలతోవైయస్ జగన్ కాసేపు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావించిన వైయస్ జగన్ ఏమన్నారంటే..భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడి. అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది. దేశ పౌరుల భద్రత ధ్యేయంగా రక్షణ బలగాలు తీసుకుంటున్న చర్యలకు దేశమంతా మద్దతుగా నిలుస్తోంది.

# పంటలకు మద్దతు ధర కరువు

ప్రజాభూమి పలాస:
జీడు రైతులను మోసం చేస్తున్న దళారులు బస్తాకు చెప్పడం 80 కేజీలు తీసుకోవడం 83 కేజీలు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన జీడి రైతులు ఉద్దాల ప్రాంతంలో ప్రధాన జీవనాధారంగా పండిస్తున్న పంట జీడి పంట ఈ ఏడాది ప్రకృతి పగబట్టడంతో దిగుబడి భారీగా తగ్గిపోయింది ప్రకృతి వైపరీత్యాలు దళారులు మోసాల వల్ల జీడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలుస్తుంది పంటపూత సమయంలో కారు మబ్బుల కారణంగా జీడిపంట దిగుబడి తగ్గిపోయింది దీనికి తోడు దళారులు తక్కువ ధరకు జీడిని కొనుగోలు చేస్తూ రైతులు మోసం చేస్తున్నారు అప్పులు పాలు అయిపోతున్నామని జీడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 13 వేల రూపాయలు కొనుగోలు చేస్తున్నామని



వ్యాపారులు రైతులకు చెబుతున్నారు ఆచరణలో గోన సంచల కు అలాగే కళాశీలకు అదనంగా ఇవ్వాలని చెప్పి మరి మూడు కేజీలు పిక్కలు అదనంగా తీసుకుంటున్నారని బాధిత రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎందుకలా అదనంగా మూడు కేజీలు తీసుకుంటున్నారు అని అడిగితే ఈ పిక్కల బాగోలేదని మీ పిక్కలకు పప్పు దిగుబడి రాదని అని చెబుతూ రైతులను నోరు మూయించే ప్రయత్నాలు దళారీలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి గత రెండు రోజుల నుంచి మాకన్న పెల్లి కొండపల్లి అనకాపల్లి తదితర గ్రామాల్లో జీడిపిక్కలు తూనికలు ప్రారంభమయ్యాయి అయితే రైతు సంఘాలు 80 కేజీల జీడిపప్పులు బస్తా 16000 కొనుగోలు చేయాలన్న డిమాండ్ ను వ్యాపారస్తులు పట్టించుకోకుండా 13 వేల రూపాయలకు కొనుగోలు చేస్తూ రైతు సంఘాల డిమాండ్కు భిన్నంగా వ్యవహరిస్తున్నారని సంఘాలు వ్యాపారాలు పై మండిపడుతున్నారు రైతులు వద్ద పిక్కలు ఉన్నంతకాలం ధర పెరగదు వర్తకులు వద్దకు చేరిన వెంటనే ధర పెరుగుతుంది ఉద్దానం జీడిపప్పు నాణ్యత రుచికి పేరుగా నిలిచాయి ఇవి పలాస ప్రాంతంలో పండిన జీడిపప్పులు



వీటిని దేశంలోనే అత్యుత్తమమైనవి గా పరిగణిస్తారు అందువల్లే ఉద్దానం జీడిపెక్కలు పప్పుకు మన దేశంతో పాటు ఇతర దేశాల్లో మంచి గిరాకీ ఉంది ఇక్కడ రైతులు పిక్కల ఎండలో ఎండబెట్టి వ్యాపారులకు విక్రయిస్తుంటారు అందువల్ల అక్కడ నాణ్యత గల జీడిపప్పు రాదు. ఇక్కడ నాణ్యతగా జీడిపప్పు వస్తుందని రైతు సంఘాలు వివరించారు జీడిపెక్కలు పంట రైతులు వద్ద ఉన్నంతకాలం మద్దతు ధర రావట్లేదు అదే వర్తకులు వద్దకు చేరిన వెంటనే జీడిపిక్కలు ధర పెరుగుతుందని రైతులు గుర్తు చేస్తున్నారు.

ప్రజాభూమి


## ఘనంగా భద్రకాళి సమేత వీరభద్రుడి సంబరం

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న భద్రకాళీ సమేత వీరభద్రుడి సంబరం అతి వైభవంగా నిర్వహించారు. బుధవారం మల్లెపల్లి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన ఆనుకుని ఉన్న భద్రకాళి సమేత వీరభద్రుని వార్షికోత్సవం గ్రామస్తులు ఇతర గ్రామస్తులు కలిపి అతి వైభవంగా నిర్వహించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఈ వార్షికోత్సవం నిర్వహిస్తారు. పాండ్రంగి అయ్యప్ప పర్యవేక్షణలో గ్రామ పెద్దలు ఇతర గ్రామస్తులు కలిపి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజాము నుండి వీరభద్రుల గంగ స్నానములు ఆచరించి పూజలు నిర్వహించారు. కోలాటాలు, గరగ నృత్యాలతో, మేళతాళలతో, భాజా భజంత్రీలతో గ్రామమంతా మహిళలు దేవుణ్ణి తలపై పెట్టుకుని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులే కాకుండా ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

## వాసవి మాత జయంతి వేడుకలకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట లోని వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయం లో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, కొత్త కొండబాబు,వాసవి బీటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా విజేతలకు తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు,కొత్త శ్రీరామకృష్ణ, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, గుంటముక్కల చిన్న, రేవూరి శ్రీను, కోరమూరు బుజ్జి,దారా శ్రీనివాస్, చిత్రపు బాబు, బొండాడ జగన్, వి నాగసత్య, బి వీరసత్య, పొట్టి రాజేష్, రామానుజ, కాకి ఆనంద్, బోండా అయ్యప్ప, బొండాడ రాజేష్ ఇతరులు పాల్గొన్నారు

## భారత స్వాతంత్ర్య విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు
### - కళామతల్లి ముద్దు బిడ్డ రవీంద్రనాథ్ ఠాగూర్

ప్రజాభూమి, వేంపల్లె



భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తెలుగు ప్రజలు గర్వించ దగ్గ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని, నోబెల్ పురస్కార గ్రహీత, గీతాంజలి రచయిత, కళామతల్లి ముద్దు బిడ్డ రవీంద్రనాథ్ ఠాగూర్ అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని, రవీంద్రనాథ్ ఠాగూర్ 164 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మన్యం ప్రజల విముక్తి కోసం, వారి ఆర్థిక, సాంఘిక సముద్ధరణ కోసం తన సుఖాలను త్యాగం చేసి ఆత్మ బలి దానం చేసిన అమరజీవి అల్లూరి సీతారామరాజు అని తులసిరెడ్డి కీర్తించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన జాతీయ గీతం జనగణమన జాతీయ స్ఫూర్తికి, దేశ భక్తికి ప్రతీక అని అన్నారు. తన సాహితీ విలువలతో భారత దేశానికి ప్రపంచం లోనే సమున్నత స్థానం కల్పించారని అన్నారు. ఆయన స్థాపించిన శాంతి నికేతన్ ఆదర్శ గురుకుల విద్యాలయమన్నారు. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ శాంతి నికేతన్ విద్యార్థి అని తులసి రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, నాగ రాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన మహోత్సవంలో వీర బ్రహ్మేంద్ర స్వామి, జగన్మాత ఈశ్వరిదేవి గుడి ఉత్సవం





ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

ఆరాధన మహోత్సవాలలో బాగంగా జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి నాలుగవ రోజు మఠం అధికారులు మరియు ఏడవ తరం వంశస్తుల ఆధ్వర్యంలో గుడి ఉత్సవం కన్నుల విందుగా సాగింది. సూదుర ప్రాంతాల నుండి మాల ధరించి వచ్చిన భక్తులు మరియు కాలి నడకన వచ్చిన భక్తులు, అన్నదాన సత్రములకు అన్నదానం చేయుటకు వచ్చిన భక్తులు స్వామి వారి దర్శనానికి క్యూ లైన్ల నడుమ స్వామి దర్శనం అనంతరం మధ్యాహ్నం గుడి ఉత్సవం పాల్గొని, చూసిన వారికీ కన్నుల విందుగా సాగింది. భక్తులు స్వామి వారిని తన్మయం తో జై వీర బ్రహ్మ జై గోవింద మాంబ జై అంటూ జయ జయ ధ్వనాలు పలికారు.

## బీఎస్పీ తోనే బహుజనులకు రాజ్యాధికారం
### -రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బహుజనలకు రాజ్యాధికారం రావాలంటే అది బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో బహుజన సంకల్ప సభను ఏర్పాటు చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు. అనంతరం అక్కడి నుంచి రైల్వే రోడ్డు మీదుగా అంబేద్కర్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన సంకల్ప సభకు రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు విద్య, వైద్యం, ఉపాధి, స్వేచ్ఛ, సమానత్వాన్ని పొందలేక అగ్రకులాలకు ఊడిగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనులందరూ అగ్రకులాల వారు పంపిణీ చేసే తాయిలాల వైపు మొగ్గు చూపుతున్నారే తప్ప బహుజనులు బ్రతుకులు మాత్రం మారలేని దీనస్థితికి చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ మనందరి కోసం ఏర్పడిన పార్టీ, మాయావతి నాయకత్వంలో బీసీలకు కుల గణన చేపట్టాలని జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకు రావడంతోనే కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణనకు ఆమోదించిందని, అది బీఎస్పీ విజయంగా అభివర్ణించారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరాం కలలు కన్న, కోరుకొన్న రాజ్యాధికారం మనం వేసే ఓటుతోనే అది కూడా బహుజన్ సమాజ్ పా ర్టీ ఏనుగు గుర్తుతోనే సాధ్యమని అందరిలో చైతన్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంపావతిని గోవిందు, ఇర్ఫాన్, కొల్లకుంట నాగరాజు, నాజీమ్ బాషా, రామాంజనేయులు, పెన్నయ్య, హనుమంతు, రాజేంద్రప్రసాద్, వినయ్ కుమార్, ఎస్ఆర్ పల్లి శ్రీనివాసులు, ఆదినారాయణ, ఖాదర్ బాషా, దాసరి ఈశ్వరయ్య, మౌలాలి, ఖలందర్, బాబు, సుబ్బరాయప్ప, గంగప్ప, కొండప్ప, మూర్తితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినిమాలకు అనుకూలమైన సంస్కృతి, వైవిధ్యభరితమైన ప్రదేశాలతో మధ్యప్రదేశ్ సినిమా నిర్మాణాన్ని సులభతరం చేసింది:
### నటుడు అమీర్ ఖాన్

- "స్పెయిన్ లాగే, మధ్యప్రదేశ్ చిత్రనిర్మాతలకు మొదటి ఎంపిక అవుతుంది" అని నిర్మాత ఏక్తా కపూర్ అన్నారు
- మధ్యప్రదేశ్ ఫిల్మ్ టూరిజం పాలసీ 2025 మరియు AVGC-XR పాలసీ 2025 ప్రారంభం
- "కొత్త విధానాలు మరింత ఆకర్షణీయంగా మరియు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయి" అని శ్రీ షియో శేఖర్ శుక్లా అన్నారు





**భోపాల్/ముంబై:** ప్రతిష్టాత్మకమైన వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ 2025లో, మధ్యప్రదేశ్ ప్రపంచ సృజనాత్మక సమాజంపై శక్తివంతమైన ముద్ర వేసింది, దాని గొప్ప సంస్కృతి, సినిమాలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ మరియు విస్తారమైన పర్యాటక సామర్థ్యాన్ని హైలైట్ చేసింది. నటుడు అమీర్ ఖాన్ శక్తివంతమైన "ఇన్క్రెడిబుల్ మధ్యప్రదేశ్" పెవిలియన్‌ను సందర్శించారు మరియు ఐటీ, సైన్స్ %d% టెక్నాలజీ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ దూబే మరియు పర్యాటక, సంస్కృతి మరియు మతపరమైన ట్రస్టులు %d% ఎండోమెంట్స్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ షియో శేఖర్ శుక్లా స్వాగతం పలికారు.

రాష్ట్రంలోని చలనచిత్ర నిర్మాణ వాతావరణం పట్ల అమీర్ ఖాన్ తన ప్రగాఢ ప్రశంసలను వ్యక్తం చేస్తూ, "మధ్యప్రదేశ్‌లోని ప్రజలు సినిమాలకు చాలా అనుకూలంగా ఉంటారు, ఇది చిత్ర నిర్మాణ ప్రక్రియను సజావుగా మరియు మొత్తం చిత్ర బృందానికి ఇబ్బంది లేకుండా చేస్తుంది. రాష్ట్రంలోని అందమైన మరియు వైవిధ్యభరితమైన ప్రదేశాలు వైవిధ్యమైన సన్నివేశాల చిత్రీకరణను సులభతరం చేస్తాయి, చివరికి సమయం మరియు బడ్జెట్ రెండింటినీ ఆదా చేస్తాయి" అని అన్నారు.కొత్తగా ప్రారంభించిన ఫిల్మ్ టూరిజం పాలసీ 2025ని ఆయన ప్రశంసించారు, మధ్యప్రదేశ్ గ్రామీణ నేపథ్యంలో పాతుకుపోయిన చిత్రాలు విమర్శకుల ప్రశంసలను పొందుతున్నాయని నొక్కి చెప్పారు. భవిష్యత్తులో సహకారాలను సూచిస్తూ, రాష్ట్రం పునరుద్ధరించిన AVGC-XR పాలసీ 2025పై ఖాన్ ఆసక్తిని కూడా చూపించారు. మధ్యప్రదేశ్‌లో చిత్రీకరించబడిన "లాపాటా లేడీస్" అనే చిత్రం ఆస్కార్‌లకు భారతదేశం యొక్క అధికారిక ఎంట్రీ కావడం గమనార్హం.

"విత్ డిజిటల్ డ్రీమ్స్ అండ్ సినిమాటిక్ విజన్: మధ్యప్రదేశ్ – ది నెక్స్ట్ క్రియేటివ్ హబ్" అనే ప్యానెల్ చర్చ నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (NMACC)లో జరిగింది. శ్రీ షియో శేఖర్ శుక్లా, చిత్రనిర్మాత ఏక్తా కపూర్, FICCI AVGC ఫోరం చైర్మన్ ఆశిష్ ఎస్. కులకర్ణి, ఆగస్టు మీడియా గ్రూప్ వ్యవస్థాపకురాలు జ్యోతిర్మయ్ సాహా, క్రియేటివ్ ల్యాండ్ స్టూడియోస్ CEO శోభా సెంథిల్, ప్రముఖ రచయిత నమన్ రామచంద్రన్, నటులు అమిత్ సియల్ మరియు శరద్ కేల్కర్ వంటి వారు ముఖ్య స్వరాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో MP యొక్క ఫిల్మ్ టూరిజం పాలసీ 2025, AVGC-XRపాలసీ 2025 మరియు రాష్ట్ర ఫిల్మ్ ఫెసిలిటేషన్ పోర్టల్ యొక్క రెండవ దశ అధికారికంగా ప్రారంభించబడ్డాయి.

'మధ్యప్రదేశ్ నా మొదటి ఎంపిక" అని ఏక్తా కపూర్ అన్నారుప్రముఖ చిత్రనిర్మాత ఏక్తా కపూర్ ఆధునిక చలనచిత్ర నిర్మాణం కోరుకునే ప్రతిదాన్ని అందిస్తున్నందుకు రాష్ట్రాన్ని ప్రశంసించారు – ఆర్థిక ప్రోత్సాహకాలు, సజావుగా సింగిల్-విండో అనుమతులు, ఉత్కంఠభరితమైన ప్రదేశాలు మరియు షూటింగ్ సౌలభ్యం – ఇవన్నీ గొప్ప సాంస్కృతిక వారసత్వంతో ముడిపడి ఉన్నాయి. "బలమైన విధాన మద్దతు ద్వారా స్పెయిన్ అంతర్జాతీయ చిత్రనిర్మాతలను ఆకర్షించినట్లే, మధ్యప్రదేశ్ కూడా చిత్రనిర్మాతకు మొదటి ఎంపికగా మారడానికి సిద్ధంగా ఉంది" అని ఆమె అన్నారు.

"కొత్త విధానాలు గతంలో కంటే ఆకర్షణీయంగా ఉన్నాయి" అని శ్రీషియో శేఖర్ శుక్లా అన్నారు

మధ్యప్రదేశ్ నిజంగా "సులభమైన షూటింగ్" గమ్యస్థానంగా అవతరించిందని, దీనికి సహకార స్థానిక పర్యావరణ వ్యవస్థ, విభిన్నమైన మరియు సుందరమైన ప్రదేశాలు మరియు క్రమబద్ధీకరించబడిన మద్దతు వ్యవస్థలు మద్దతు ఇస్తున్నాయని శ్రీ షియో శేఖర్ శుక్లా నొక్కిచెప్పారు. రాష్ట్ర బలమైన ప్రోత్సాహక నిర్మాణాన్ని వివరిస్తూ, చిత్రనిర్మాతలు రాష్ట్రంలో మొదటిసారి షూటింగ్ కోసం ?1.5 కోట్ల వరకు, రెండవసారి షూటింగ్ కోసం ?1.75 కోట్ల వరకు మరియు మూడవసారి షూటింగ్ కోసం ?2 కోట్ల వరకు ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులని ఆయన పంచుకున్నారు. ప్రాంతీయ భాషలలో మరియు స్థానిక ప్రతిభ ఉన్న చిత్రాలకు అదనపు ప్రోత్సాహకాలు కూడా అందించబడతాయి.

"మా ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు, ఇబ్బంది లేని అనుమతులు మరియు సాంస్కృతికంగా లీనమయ్యే వాతావరణంతో, మధ్యప్రదేశ్ భారతదేశం యొక్క తదుపరి చిత్రీకరణ కేంద్రంగా ముంబైకి తన డబ్బు కోసం పోటీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది" అని ఆయన అన్నారు.వేవ్స్ 2025 సమ్మిట్‌ను ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రారంభించారు మరియు భారత ప్రభుత్వ సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహించింది.

## దోపిడి,పీడనలు లేని సమాజం కోసం అల్లూరి పోరాట స్ఫూర్తితో పోరాడాదాం- బి.రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతిని పురస్కరించుకుని , ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (ఏపీ ఆర్ సి ఎస్ ), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్ టు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్,ఎ ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షుడు కుంచె అంజిబాబు మరియు, ఏపీ ఆర్ సి ఎస్ , ఏఐఎఫ్ టు యు ప్రజాసంఘాల శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు, మతోన్మాద, కార్పొరేట్ దోపిడీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశ ప్రజల ధన,మాన ప్రాణాలను దోచుకుంటున్న రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుడని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాష్టికాన్ని చూసి చలించి అతి చిన్న వయసులోనే తన కుటుంబాన్ని వదిలిపెట్టి అడవి అడవి బాట పట్టాడన్నారు. ఆదివాసులను కూడగట్టి, అనేక పోరాటాలు జరిపాడు అన్నారు. బ్రిటిష్ దాస్య సుంకాల నుండి ఈ దేశ ప్రజలను విముక్తి చేయడానికి అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించాడన్నారు. దేశంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని, ఈ 78 ఏళ్ల స్వా(హా)తంత్ర్య భారతంలో నేటికీ, వివక్షత, నిరుద్యోగం, దోపిడి వంటి అసమానుతులు పోలేదని, అవి మరింత పెరిగాయి అన్నారు. తెల్లదొరల పోయి, నల్ల త్వరలు వచ్చారని, అధికార మార్పిడి జరిగింది తప్ప దోపిడీ విధానాల మారలేదు అన్నారు.ప్రభుత్వమే అల్లూరి వర్ధంతిని జరుపుతూనే అల్లూరి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్మికులను నిరుద్యోగులుగా మారుస్తున్నారన్నారు. అడవిలోని కనీస సంపదను కార్పొరేట్లకు అప్పగించడం లో భాగంగానే కగార్ దాడులు చేస్తూ, అమాయక ఆదివాసులను చంపేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు మేధావులు , ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మతోన్మాద,కార్పొరేట్ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా అల్లూరి స్ఫూర్తితో మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు,PDSU(v) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కె రామలింగేశ్వరరావు ,జాన్, పైడిమల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోరుముచ్చి నాంచారయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గోరుముచ్చి నాంచారయ్య ట్రస్ట్ సౌజన్యంతో మండలం లోని రెడ్డి గణపవరం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హెల్ప్ హాస్పిటల్ విజయవాడ వారి సహకారంతో నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ సూచకంగా బుధవారం గిరిజన నృత్యాలతో వైద్య బృందాన్ని స్వాగతం పలికి అల్లూరి సీతారామరాజు 102 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గోరుముచ్చి నాంచారయ్య చిత్రపటానికి కూడా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గోరుముచ్చి నాంచారయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు జి నీలిమ, గ్రామ పెద్దలు గద్దె లక్ష్మణరావు , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు యూత్ నిర్వాహకులు పి. మంగరాజు మాట్లాడుతూ గోరుముచ్చి నాంచారయ్య ట్రస్ట్ సౌజన్యంతో ఈ ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని, మండలంలోని అన్ని గిరిజన గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని హెల్ప్ హాస్పిటల్ యాజమాన్యం భావించి ఈ మెడికల్ క్యాంపును నిర్వహించటం అభినందనీయమని ఆయన తెలిపారు. గోరుముచ్చి నాంచారయ్య ట్రస్ట్ చైర్మన్ జి. అరుణ్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో ఈ విధమైన వైద్య శిబిరాలను నిర్వహించడం వలన ఆయా ప్రాంతాల్లో వైద్యం పట్ల అవగాహన పెరుగుతుందని,వైద్యం పట్ల సరైన అవగాహన కల్పించడంతోపాటు వైద్యం చేయించు కోలేనటువంటి నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా మా ట్రస్టు పని చేస్తుందని తెలిపారు. గ్రామ పెద్దలు గద్దె లక్ష్మణరావు మాట్లాడుతూ సేవాభావంతో ఈ విధమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనడం సంతోషంగా ఉందని, సుమారు 25 మంది యువకులు ప్రత్యక్షంగా వైద్యం శిబిరంలో వాలంటీర్లుగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగరాజు తోపాటు జి పవన్ కళ్యాణ్ ప్రధాన నిర్వాహకులుగా ఉన్నారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఏ రవి ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు తెల్లం రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు మొడియం నాగమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రత్నాజీ, భౌమరాజు సత్యనారాయణ, రెడ్డి గణపవరం గ్రామ సర్పంచ్ తెల్లం జయమ్మ, తెల్లం ప్రసాదు, కొర్సా జలపాలు, పునేం దుర్గారావు, పుసులూరి భాస్కరరావు, ముళ్ళపూడి హర్ష, పుసులూరి రవిచంద్ర, గురజాల వెంకటేశ్వరరావు, గుండి రామ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా వాసవీ జయంతి వేడుకలు
### -ద్విచక్ర వాహనాల ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో బుధవారం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలిసిన అమ్మవారి దేవాలయం తో పాటు డిఆర్ కాలనీలో ఉన్న వాసవీ అమ్మవారి దేవాలయంలో వేడుకలు నిర్వహించారు. ప్రధాన దేవాలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలను అర్చకులు ప్రారంభించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్ విగ్రహాన్ని బంగారు చీరతో అలంకరించడంతోపాటు వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జె పి కే రాము ఆధ్వర్యంలో వాసవీ జయంతిని పురస్కరించుకుని దేవాలయ ఆవరణలో పెద్ద ఎత్తున కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆర్యవైశ్య యువకులు జై వాసవీ, జై జై వాసవీ అంటూ నినాదాలు చేశారు. దేవాలయంలో మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# సీతారామరాజుకు నివాళులర్పించిన బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి కార్యక్రమంను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పుష్పలంకారణ చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం గిరిజనుల కొరకు అయన ఎంతగానో పాటుపడ్డారనీ, ఆయన త్యాగాలను, ఆశయాలను, మనం అందరం ఎన్నటికీ మరువలేమని, ఆయనలాంటి అల్లూరి సీతారామరాజులు మన్యంలో ఎందరో పుట్టాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ , జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొల మధు, పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

# తన పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా! ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



తన పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు అని పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు అన్నారు.తన పేరు చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తాం , ఇతర పనులు చేయిస్తాం అంటూ ప్రజలని మోసం చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. అలాంటి వారు ఎదురైతే నేరుగా నాకు తెలియచేయండి.కూటమి ప్రభుత్వంలో అలాంటివారిని సహించేది లేదు.పార్టీలో ఉంటూ తన పేరు చెప్పి అలాంటి వసూళ్లకు పాల్పడితే పార్టీ నుండి తొలగించడానికి కూడా వెనుకాడం అని హెచ్చరించారు.తన పేరు చెప్పి బెట్టింగులు, జూదాలు, భూకబ్జాలు, దందాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్న అన్నారు.పోలవరం నియోజకవర్గ ప్రజలకు నిస్వార్ధంగా తాను సేవ చేస్తూ ఉంటే కొంతమంది కేటుగాళ్లు వల్ల గిట్టని వాళ్లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.తన పేరు చెప్పి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 8978989476 కు వాట్స్ అప్ ద్వారా తెలియజేయాలన్నారు. జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి రవికుమార్, జీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, జీలుగుమిల్లి అధ్యక్షుడు కోలా మధు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఆదివాసి టీచర్ అసోసియేషన్, ఆదివాసి జెఎసి కృషి.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఆదివాసి జేఏసీ సంయుక్త కృషి చేసినట్లు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు తెలిపారు. బుట్టాయిగూడెంలో స్థానిక విలేకరులతో బుధవారం జలగంరాంబాబు మాట్లాడుతూ మెగా డీఎస్సీ నందు ముంపు మండలాల అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే క్రమంలో నాన్ లోకల్ గా చూపిస్తుందని, దీంతో ఆయా అభ్యర్థులకు కలిగే నష్టాన్ని వివరించారు. ఈ సమస్యను ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి ఆధ్వర్యంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఆదివాసి జేఏసీ కలసి విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి కోనా శశిధర్ కు వివరించినట్లు చెప్పారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శశిధర్ విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించినట్లు చెప్పారు. ఈ క్రమంలోనే గిరిజన సంక్షేమ శాఖలో పండిట్, పి ఈ టి పదోన్నతులు, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు, టర్న్ డ్యూటీలు, నైట్ డ్యూటీలు తదితర సమస్యలను ఎమ్మెల్సీ గోపిమూర్తి ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ప్రధాన కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు చెప్పారు. సమస్యలను పరిశీలించి, వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు, జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కుంజం రమేష్, జిల్లా సహాధ్యక్షుడు తెల్లం గంగరాజు , ఆదివాసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొడియం శ్రీనివాసు హాజరైనట్లు చెప్పారు.

# నాలుగవ రోజు అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర

ప్రజాభూమి, వేలేరుపాడు



రుద్రంకోట గ్రామంలో కొనసాగుతున్న మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం నాలుగవ రోజు వైభవంగా కొనసాగింది. అమ్మవార్ల ప్రతిమలను గ్రామంలోని నాలుగు వీధుల్లో మేళ తాళాలు మంగళ వాయిద్యాల మధ్య గణాచారుల నృత్యాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి ముందు మొక్కులు చెల్లించుకునేవారు అమ్మ వార్ల ( గరిగలు) ప్రతిమలుకి పసుపు కుంకాలు, పట్టు వస్త్రాలు, ఫలహారాలను సమర్పించుకుంటున్నారు. ఈ విధంగా జాతర నిర్వహించడం వలన గ్రామంలోని ప్రజలు, పశువులు, పాడి పంటలు అన్ని ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉంటాయన్న నమ్మకం అనాది నుంచి కొనసాగుతూ వస్తుంది. ఐదవ రోజు గురువారం జాతర ఆఖరి రోజు కావడంతో అదేరోజు బండి కొలుపులు కార్యక్రమంతో జాతర మహోత్సవం సమాప్తం కానున్నందున భక్తజనులు అధిక మొత్తంలో పాల్గొనే అవకాశాలు రెండుగా ఉన్నాయి.

# వరదలు వచ్చే సమయం ఆసన్నమైనది

## - తమ గ్రామానికి న్యాయం జరగాలని కలెక్టర్ ను వేడుకున్న తాటుకూరు గొమ్ము కాలనీవాసులు

ప్రజాభూమి, వేలేరుపాడు




గోదావరి వరదలు వచ్చే సమయం ఆసన్నమైందని, తమ గ్రామానికి సైతం ఆర్ అండ్ ఆర్ పరిహారాలు అందించి, పునరావాసానికి తరలించాలని, గోదావరి ముంపుకు ప్రథమంగా గురీ అయ్యే తాటుకూరుగొమ్ము కాలనీకి చెందిన ప్రజలు, బుధవారం ఏలూరు వెళ్లి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి విన్నవించారు. తమ గ్రామం సైతం వరదల సమయంలో అన్ని గ్రామాలతో పార్టీ ముంపుకు గురవుతుందని అయినప్పటికీ కాంటూర్ల పేరుతో తమ గ్రామానికి ఏ విధమైన పరిహారాలు అందించలేదని తెలిపారు. ఇప్పటికైనా వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని తమకు పోలవరం పరిహారాలు అందించి పునరావాసాలకు అందరితోపాటు తరలించాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ తప్పకుండా న్యాయం చేస్తానని గ్రామ సభలకు సహకరిస్తే ఈ సమస్యలు ఎప్పుడో పరిష్కారం అయ్యేవని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అర్జా భిక్షమరావు, వలపర్ల చిట్టిబాబు, స్పందన, అనసూయ, కేదాశ విష్ణు, మానుపల్లి జయమ్మ, నంబూరి కనక, నిర్మల, సీత తదితరులంతా ఉన్నారు.

# తొలకరి నాటికి మరమ్మతులు పూర్తి చేయండి: అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశం.

**ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి సీతంపేట కాలువ సైఫన్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



కాలువల మరమ్మతుల పనులు తొలకరి నాటికి పూర్తి చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. దెందులూరులో రూ.77.45 లక్షల వ్యయంతో చేపట్టిన సీతంపేట కాలువ సైఫన్ మరమ్మతు పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి బుధవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. కాలువ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సీతంపేట కాలువపై సైఫన్ మరమ్మతులతో ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దెందులూరు నియోజక వర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎంపీ ప్రశంసించారు. ప్రాధాన్యత క్రమంలో ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వాన్ని, కొందరు కావాలనే సామాజిక మాధ్యమాల్లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు దెందులూరు సమీపంలో నిరుపయోగంగా ఉన్న రైల్వే లోలెవెల్ బ్రిడ్జిని ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. వర్షాకాలంలో వరద నీరు పోటెత్తి సందర్భాల్లో రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నా మని స్థానికులు ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజనులు అంటే ఉద్యోగస్తులకు ఆటవిడుపు!

**ఏజెన్సీలో విద్య ప్రమాణాలు ఏటికాయడే తీసికట్టు!**
**పని చేసే చోటే ఉద్యోగస్తులు ఉంటే ఒట్టు!**
**మండల స్థాయి పర్యవేక్షకులే కరువు!**
**డబ్బులు తీసుకున్న పాస్ చేయలేని పరిస్థితి!**
**ఉపాధ్యాయుల పైన తిరగబడుతున్న పిల్లల తల్లిదండ్రులు!**

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి





ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన పిల్లల పైన ఉపాధ్యాయులు కసి తీర్చుకున్నట్టు ఉంటుందని ఈ ప్రాంతపు గిరిజనులు వాపోతున్నారు. పిల్లల తల్లిదండ్రులు చదువుకోక, అక్షరజ్ఞానం లేకపోయినా, తమ పిల్లల భవిష్యత్తు అయిన తీర్చిదిద్దుకుందామని ఆశించిన, పిల్లల తల్లిదండ్రులకు ఆశాభంగం ఎదురవుతుంది. మాకు ఎట్లాగో విద్యాబుద్ధులు లేవు, సరియైన పరిజ్ఞానం లేదు తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించుకుందామని ఆశించిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు తమ రోదని ఎదురవు తుందని వాపోతున్నారు. జీలుగుమిల్లి మండలంలోని ఐటీడీఏ పరిధిలో పోగా మిగిలిన మీ మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మలగలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ యాడేది పదోతరగతి పరీక్ష ఫలితాల శాతం ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రుని కంటతడి పెట్టి స్తుంది. మూడు పాఠశాలలలో కూడా అతి తక్కువ ఉత్తీర్ణశాతం నమోదయిందంటే పరిస్థితి అర్థం చేసుకో వచ్చు. ఉపాధ్యాయుల తీరు, స్థానికంగా లేకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం, ఫలితాలు పైన కనబడు తుంది. పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థు లకు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆయా తరగతి క్లాసులు నిర్వహించవలసి ఉన్నప్పటికీ తూతూ మంత్రంగానే సాగిస్తున్నారు. కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనీసం క్లాసులు కూడా నిర్వహించకపోవడం శోచినియం. ఈ పాఠశాలలో వాచ్మెన్ తప్ప ఏ ఒక్కరూ కాన రాలేదు. ప్రధానోపాధ్యా యురాలకు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వచ్చే పరిస్థితి నెలకొంది. దీనిని బట్టి మండల స్థాయి అధికారులు, డి ఓ ఈ వై లు గా ఎంతగా ఉందో నీళ్లు అర్థం పదు తుంది. జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులు వచ్చినప్పటికీ అధ్యా పకులు లేక పిల్లలు బిక్కు ముఖం వేసుకొని కూర్చుని ఉన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ తప్ప మరి ఎవరూ లేకపోవడం విశేషం. ఒక ఉపాధ్యాయుడు మాత్రం తన క్లాసులు చెప్పుకుంటున్నానని విలేక రులకు చెప్పడం విశేషం. ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యా యులు అశ్వరావుపేట, జంగారెడ్డిగూడెం ప్రాంతాల నుండి రావాల్సి ఉంది. మొలగులంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 22 మంది విద్యార్థులు గాను ఎనిమిది మంది ఉత్తీర్ణులయ్యారు. మిగిలిన వారికి క్లాసులు చెప్పవలసినప్పటికీ తూతూ మంత్రం గాని సాగుతుంది. ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లేకపోవడం విశేషం. ఏకంగా ఈ పాఠశాలలో పదో తరగతిలో పాస్ చేయిస్తామని విద్యార్థుల నుండి నగదు తీసుకొని పాస్ చేయించలేక, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి తీవ్ర నిరసనలు ఎదుర్కొంటున్నారు. డబ్బులు కట్టిన ఉపాధ్యాయుల పైన విద్యార్థుల తల్లిదండ్రులు తిరగబడ్డారు. మేము ఇచ్చిన డబ్బులు మాకు అయినా ఇచ్చేయండి, మా పిల్లలు టీసీలు ఇచ్చేయండి, వేరే ప్రాంతాలలో నైనా చేపించుకుని పిల్లలు భవిష్యత్తు తీర్చిదిద్దుకుంటా మంటూ లబోదిబోమంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన పిల్లలంటే ఉద్యోగ స్తులకు ఆటవిడుపుగా ఉంది. జీలుగుమిల్లి మండలం లో ఇంత జరుగుతున్న ఎంఈఓ లు మాత్రం మాకేమి పట్టిన పరిస్థితిగా నెలకొంది. డి ఓ ఈ ఓ వైలు పర్యవేక్షణ లేకపోవడం తో ఇక్కడ వీళ్ళ ఇష్టారాజ్యంగా ఉంది. ఇక్కడ ఎంఈఓ కి చేస్తున్న ఆయన 9 ఏళ్ల నుండి ఈ మండలంలోని తెష్ట వేసుకొని కూర్చున్నాడు. పై స్థాయి అధికారులను మేనేజ్ చేయగలుగుతు న్నామనే ఉద్దేశంతో ఈ మండలంలోని ఉద్యోగస్తులు ఆడిందట పాడిన పాట కింద ఉంది. మండల స్థాయి అధికారులకు ఫోన్లు చేసిన ఏ ఒక్కరు స్పందించక పోవడం విశేషం . ఏది ఏమైనా జీలుగుమిల్లి మండలం లోని విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి మా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దండి అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు.

### " ఎంఈఓ శ్రీనివాలు వివరణ "

జీలుగుమిల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్తీర్ణత తగ్గిన మాట వాస్తవమేనని అన్నారు. ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పైన పై స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. ఎప్పటికప్పుడు పై అధికారులకు నివేదిస్తున్నామని చెప్పేరు. ఫోన్లు చేసినప్పుడు వివిధ మీటింగులో ఉండటంవల్ల సమాధాన ఇవ్వలేకపోయామని చెప్పారు.



# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం




స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. మండలంలోని లంకపాకల, పందిరి మామిడిగూడెం, నూతి రామన్న పాలెంలలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు ప్రగతిశీల విద్యార్థి సంఘం(పిడిఎస్ యు), ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్), ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) ఆధ్వర్యంలో బుధవారం అల్లూరి వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లంక పాకల వర్ధంతి సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయ కుడు కారం రాఘవ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులపై మన్యంలో ప్రజలను కూడగట్టుకుని విప్లవ సాయుధ పోరాటం పెద్ద ఎత్తున చేశారన్నారు. దేశ ప్రజలను అన్యాయానికి, దోపిడికి గురి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపు ఎరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పందిరిమామిడిగూడెం వర్ధంతి సభలో పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి టి. బాబురావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్రం కోసం రాజీలేని విప్లవ పోరాటాలు చేసిన నిప్పు రవ్వ, అగ్ని కెరటం అని కొనియాడారు. యువత మద్యానికి బానిస కాకుండా ఉద్యోగం, ఉపాధి కోసం పోరాడాలన్నారు. పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు వెట్టి భారతి మాట్లాడుతూ మన్నెంలో గిరిజన మహిళలను వెట్టి చేయిస్తూ, శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడాన్ని అల్లూరి వ్యతిరేకించా రన్నారు. గిరిజన ప్రజల అభివృద్ధి కోసం అండగా నిలబడి పోరాడారన్నారు. నూతి రామన్నపాలెం వర్ధంతి కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్య క్షుడు బన్నే వినోద్ మాట్లాడుతూ మన్యం విప్లవ వీరుడు భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. భారతదేశ ప్రజలను దోపిడీకి గురిచేస్తున్న బ్రిటిష్ పాలకులపై విప్లవ సాయుధ పోరాటాలు అల్లూరి సీతారామరాజు చేశారన్నారు. నేడు కూడా భారతదేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ ప్రజలను అన్యాయానికి దోపిడికి గురి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అండగా ఉన్న నక్సల్స్ ను కగార్ ఆపరేషన్ పేరుతో అంతం చేసి అటవీ ఖనిజ సంపదను బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం, కట్టం నాగేశ్వరావు, అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, కోరసవారిగూడెం సర్పంచ్ కోర్సు గంగరాజు, అలివేరు ఉప సర్పంచ్ చింతల కృష్ణ, కరకాల నడిపి రాజు,మామిడి మురళి, కట్టం శిరమ రాజు, ధర్మల అర్జునుడు, కెచ్చల విశ్వనాథ్ రెడ్డి, గురుగుంట్ల బాబురావు, గురుగుంట్ల రమేష్, కోర్స వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పాకిస్తాన్ ఉద్రిక్తల మధ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై - చెన్నారావు

ప్రజా భూమి, కామవరపుకోట




పహల్గాం దాడితో భారత్ – పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమనడంతో పాటు పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ ఆర్మీ ఎటాక్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎక్కడిక్కడ మాక్ డ్రిల్స్ జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే యుద్ధం వస్తే ప్రజలను ఎలా ఎలెర్ట్ చేయాలి.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలిన అనే అంశంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల అధికారుల సన్నాహక సమావేశం జరిగింది. తహసీల్దార్ ఎలీషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎలీషా, ఎంపీడీవో సరళకుమారి, ఎస్సై చెన్నారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కుమార్ తో పాటు మండలంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అల్లూరి వంటి అమరుల త్యాగాలు మరవకూడదు

ప్రజా భూమి, వేలేరుపాడు



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలను ఎన్నడు మరోకూడదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకుడు సిరికొండ రామారావు అన్నారు. వేలేరుపాడులోని సీతారామరాజు విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెల్లదొరలను భారతదేశం నుండి తరిమికొట్టిన యోధుల్లో సీతారామరాజు తన వంతు పాత్ర పోషించారని. ఆయన మరణించి ఇప్పటికీ 101 సంవత్సరం అయిందని గుర్తు చేశారు. అటువంటి త్యాగ పురుషుని ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డల ముత్యాలరావు, కట్టం ముత్యాలరావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి..

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలన్నీ ఎన్నికల తరువాత అధికారం చేపట్టి హామీలు గాల్లోకి వదిలేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉద్యోగులు పెన్షనర్ల వింగ్ జాయింట్ సెక్రెటరీ చిలకమర్తి సాయి ప్రసాద్ విమర్శించారు ఈ మేరకు ఆయన ప్రత్తిపాడు లో ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రభుత్వం 30 వేల కోట్లు బకాయిలు ఉండగా7300 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ఆయన అన్నారు రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేదని పదే పదే ఈ ప్రభుత్వం చెబుతోంది అన్నారు సీనియర్ ముఖ్యమంత్రిగా తనకు పరిపాలన అనుభవం అపారంగా ఉందని పదే పదే ప్రచారం చేసుకున్న ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆర్థిక తెలియకుండానే ఓట్ల కోసం ప్రజలతో పాటు ఉద్యోగులను కూడా మోసం చేశారా అని సాయి ప్రసాద్ అన్నారు సిపిఎస్ ఎప్పుడు రద్దు చేస్తారా అని 3 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నారన్నారు కూటమి ప్రభుత్వం అధికారుల్లో వచ్చాక ఇంతవరకు ఉద్యోగులు ఒక్క రూపాయి ఆర్థిక ప్రయోజనం పొందలేదన్నారు పెండింగ్లో ఉన్న డి .ఎ. బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ స్కేలు ఇవ్వాలని పిఆర్సి ప్రకటించి ఐ.ఆర్.30 శాతం ప్రకటించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉద్యోగులు పెన్షనర్స్ వింగ్ జాయింట్ సెక్రెటరీ చిలకమర్తిసాయి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మార్స్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలోరవీంద్రనాథ్ ఠాగూర్ కు ఘన నివాళి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం, మార్స్ కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో రవీంద్రనాథ్ ఠాగూర్ 164 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక మార్స్ కంప్యూటర్స్ నిర్వాహకులు అడపా దుర్గారావు నేతృత్వంలో ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆసియా ఖండంలో మొట్టమొదటి సారి నోబెల్ బహుమతి పొందిన వ్యక్తి ఠాగూర్ అన్నారు. ఈకార్యక్రమంలో నీలం సాయి దుర్గ, రాయల సాయి ఝాన్సీ, సత్య కనక దుర్గ,అడబాల రామ్ చరణ్, డి. అరవింద్, పోసరి విష్ణు,డింపు , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర రక్షణ సదుపాయాల పై అవగాహన సదస్సు



ప్రజా భూమి జగ్గంపేట

కలెక్టర్,కాకినాడ జిల్లా వారి ఆదేశాముల మేరకు జగ్గంపేట మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామము నందు పౌర రక్షణ సదుపాయాల బలోపేతం మరియు సమాజ శిక్షణ, పౌర రక్షణ చట్టం 1968 ప్రకారం పాటించవలసిన అంశముల పై తీసుకోవలసిన జాగ్రత్త పై అవగహన కార్యక్రమము నిర్వహించడం జరిగియున్నది. సదరు కార్యక్రమములో ప్రజలు యుద్ధ సమయములో ఏవిధమైన చర్యలు తీసుకువాలో, సైరాన్ సంకేతం ఇచ్చినప్పుడు ఏవిధముగా జాగ్రత్తలు తీసుకువాలో తెలుయజేసినారు. కార్యక్రమములో మండల స్థాయి అధికారులు అయిన తహసీల్దార్, ఎంపీడీవో ఫైర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# జే అన్నవరంలో అల్లూరికి కూటమి నాయకులు ఘన నివాళి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం జె.అన్నవరం గ్రామంలో అప్పటి తూర్పుగోదావరి జిల్లా విశాఖ జిల్లాలలోని మన్యసీమ లో బ్రిటిష్ సామ్రాజవాదులను వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎగరేసి గాండ్రించిన బెబ్బులి, తెలుగు పౌరుష జ్వాలాగ్ని ఖండాంతరాలు వినిపించేలా చేసిన అగ్గిపిడుగు, నెత్తురు మండే యువతకు ఆరాధ్యుడు మన్యం ప్రజల హృదయంలో కొలువైన దైవం గా పిలువబడే విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు గ 101 వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆ మహనీయునికి జె.అన్నవరం ఎన్ డి ఏ కూటమి నాయకులు ,గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొని అల్లూరికి ఘన నివాళులర్పించారు.

# ఎంఎల్ హెచ్‌పిలు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలి.




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

గత 20 రోజులుగా సమ్మె చేపట్టిన ఎం ఎల్ హెచ్ పి లు చేస్తున్న అసత్య ఆరోపణ లను మానుకోవాలని ఏలేశ్వరం అర్బన్, రూరల్ ఏఎన్ఎంలు బుధవారం హెచ్చరించారు. రాత్రి అనకా పగలనక ప్రతి నిత్యం ప్రజా ఆరోగ్య కోసం పాటుపడుతున్న ఏఎన్ఎం ల పనితీరుపై ఎం ఎల్ హెచ్ పి లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమన్నారు. వారికి ప్రభుత్వం కొన్ని బాధ్యతలు అప్పజెప్పారని వాటిని సక్రమంగా నిర్వహించ లేక తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు . ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు పని గంటలతో సంబంధం లేకుండా వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని కించపరుస్తూ మాట్లాడే అర్హత వారికి లేదని ఎద్దేవా చేశారు.ఈ మేరకు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సిహెచ్ఓ పి మాణిక్య కుమారి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం ఏలేశ్వరం అర్బన్,రూరల్ ఏఎన్ఎంలు ఉన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జై భీమ్రావు భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిశెట్టి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



చాలా గ్రామాల్లో అనధికారికంగా విద్యుత్ కోతలు చెట్లు పడిపోయాయి గాలి వీసింది వర్షం కురిసింది. వంటి కబుర్లు చెప్పి తప్పించుకుంటున్న అధికారుల పై జై భీమ్రావు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు ఆగ్రహం బుధవారం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులపై కొరవడిన పర్యవేక్షణ అని ఆయన ఆక్షేపించారు. వేలకు వేలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్న ఏంటి మాకు ఈ విద్యుత్ బాధలు అని వినియోగదారులు లబోదిబోమంటు తన వద్ద వాపోతున్నారన్నారు. ఎన్నిసార్లు, ఎంతమంది ఫోన్ చేసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు ఏలేశ్వరం మండలం లోని పలు గ్రామాల్లో కనబడని లైన్ మెన్ లు గ్రామాల్లో అనధికార లైన్మెన్ లదే రాజ్యం ఉందని ప్రభుత్వం లైన్ మాన్ లకు ఉద్యోగం ఇస్తే,వారి స్థానం లో ప్రైవేట్ లైన్మెన్లు అనధికారిక లైన్మెన్ లను నియమించుకుంటున్నారు. ఈ మండలంలో ఉన్న లైన్ ఇన్స్పెక్టర్ కనిపించరు. వినియోగదారుల బాధలు ఇబ్బందులు ప్రభుత్వ అధికారులైన విద్యుత్ శాఖ ఏఈలు వినిపించుకోరు. ఏడీలు పట్టించుకోరు. జనమంతా ఒక్కటే గోల. ఉక్కపోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు బాధలను పట్టించుకోవటం లేదని అలాగే గ్రామాలలో విద్యుత్ సరిగ్గా ఉండకపోవడంతో తాగు నీరు లేక విలవిలాడుతున్న వారు పట్టించుకోవటం లేదని విమర్శించారు. అధికారుల పనితీరు మారకుంటే త్వరలోనే ఉద్యమం చేపడుతామని దాడిశెట్టి వీరబాబు ఈ సందర్భంగా వెల్లడించారు.

# భారత్ పై పాకిస్తాన్ యుద్ధానికి దిగితే ప్రజలను ఏ విధంగా రక్షించుకోవాలో పోలీస్ స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు అవగాహన సదస్సు

## ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్ ఎం. సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో మాస్ డ్రిల్లింగ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





పెహల్గామ్లో ఏప్రియల్ 22వ తేదీన ఉగ్రవాదులు అమాయక టూరిస్టులలో 26 మందిని మూస కోతగా దాడి చేసి మారణ హోమం సృష్టించారు దానికి ప్రతి గా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ పేరుతో మంగళవారం రాత్రి ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ కి చెందిన 9 ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడిని పురస్కరించుకొని పాకిస్తాన్ భారత్ పై యుద్ధం ప్రకటించవచ్చునేఅనుమానాలు అలుముకుంటున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ముందు జాగ్రత్త చర్యగా ప్రజలు ఎవ్వరికీ నష్టం కాకుండా సంబంధిత రాష్ట్రాల పోలీస్ స్థానిక సంస్థల ఆధ్వర్యంలో యుద్ధం గూర్చి అవగాహన కల్పిస్తుంది. దీనిలో భాగంగా ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ నేతృత్వంలో స్థానిక బాలాజీ చౌక్ వద్ద ప్రజలకు పోలీస్ అధికారుల ద్వారా యుద్ధం గాని సంభవిస్తే ఏకముక్తంగా సైరన్ మోగగానే ప్రజలందరూ తమ తమ ఇండ్లలోని విద్యుత్ దీపాలను ఆర్పేసి చీకట్లో అధికారులు చెప్పే వరకు లైట్లు వేయెద్దంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. భారతదేశంపై ఏ క్షణమయంలోనైనా పాకిస్తాన్ యుద్ధానికి ఎగబడవచ్చునని ఈ పరిస్థితుల్లో ప్రజలందరూ ప్రభుత్వానికి అండగా నిలవాలని ముఖ్యంగా ఆహార దినుసులు ఇన్వర్టర్ సౌకర్యం పొందాలని అలాగే ముఖ్యంగా ఇంటి నుంచి ప్రజలు బయటికి రాకుండా ఉండాలని నగర పంచాయతీలోని ముఖ్యమైన కేంద్రాలలో మైకు ద్వారా కమిషనర్ సత్యనారాయణ ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ వారి సెల్ నెంబర్ కు కాల్ చేసి తమ పరిస్థితిని వివరించాలన్నారు. ముఖ్యంగా సైరాన్ ఏర్పాటు చేస్తున్నామని భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన హెచ్చరికలతో గ్రామంలో సైరన్ మ్రోగుతుందని దానిని బేస్ చేసుకుని ప్రజలందరూ ఆ పరమతంగా ఉండాలని ఆయన ప్రజలను ముందు జాగ్రత్తలతో కూడిన హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు భారత్ పాకిస్తాన్ మధ్య జరిగే యుద్ధ సూచనలకు గూర్చి ఏ విధంగా రక్షణ పొందాలో వివరిస్తూ ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఏ ఎస్ ఐ అడ్డాల నూకరాజు ఆధ్వర్యంలో సిబ్బంది ఈశ్వరావు లోవ కుమార్ తదితరులతో మాస్ ఎడ్యుకేషన్ నిర్వహించారు.

# మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో జనసేన క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్లు పంపిణీ

ప్రజా భూమి శంఖవరం,



శంఖవరం మండలం అన్నవరం రాఘవేంద్ర రెసిడెన్సీలో జనసేన పార్టీ క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్ల పంపిణీ జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) ఆధ్వర్యంలో జరిగింది.జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నుంచి వచ్చిన పార్టీ ప్రతినిధులు అక్షయ్, సాయి సమక్షంలో మంగళవారం రాత్రి పార్టీ సభ్యత్వం చేసిన క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ),జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 76 మంది క్రియాశీలక సభ్యత్వం చేసిన వాలంటీర్లు ఉన్నారని వారు నమో చేసిన 9000 కి పైగా సభ్యత్వం కిట్లను వారికి మాత్రమే అందజేయడం జరుగుతున్నదని, క్రియా వాలంటీర్లు అందరూ కూడా తప్పకుండా వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ప్రతి ఒక్క జన సైనికుడికి ఐడి కార్డులు సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు.భవిష్యత్తులో సభ్యత్వం తీసుకున్న ప్రతి జనసైనికుడికి కేంద్ర కార్యాలయం నుంచి ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా సమాచారం అందజేయడం జరుగుతున్నదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షుడు రామకుర్తి కామేష్, వీర మహిళ దలే జ్యోతి, ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షుడు శీరం శ్రీను,గంగిరెడ్ల మణికంఠ, పలివెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం..



## రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం కోటమి ప్రభుత్వం....

## గత వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలే లేవు...

## ప్రత్తిపాడు ఎమ్మెల్యేవరుపుల సత్యప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామంతో పాటు మార్కండేయపురం గ్రామాలలో త్రాగునీటి సౌకర్యానికి సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు నూతన బోర్వెల్ లకు ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన చేసారు . అనంతరం ఏలేశ్వరం వెలుగు కార్యాలయం నందు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు . అలాగే ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయం నందు రైతులకు సుమారు 26 లక్షల రూపాయల వ్యయంతో వ్యవసాయ కొనుగోలు చేసిన పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అభినందించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని 90 రోజులపాటు నిర్వహించి అనంతరం 25 వేల రూపాయలు విలువచేసే కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేయనున్నామని అన్నారు.రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,దానిలో భాగంగానే సబ్సిడీలపై రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను అందజేశామని ఎమ్మెల్యే అన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు.నేను రెండు నెలలు అనారోగ్యం రీత్యా ప్రజలలో లేకపోయినా పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేస్తూ ప్రజా మన్ననలు పొందారని వారందరికీ నాహృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా సత్య ప్రభ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి)ఎంపీడీవో సూర్యనారాయణ,జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),సూతి బూరయ్య, పసల సూరిబాబు, చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,బుద్ధ సూర్యప్రకాష్,మైరాల కనకారావు, కొప్పుల బాబ్జి, అలకరాజు,బ్యాంకు రాజు, శ్రీధర్, జిగటాపు సూరిబాబు, పలివెల వేంకటేశ్వరరావు, పలివెల శ్రీను,గంగిరెడ్ల మణికంఠ,,కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్యం సాయుధ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వవర్ధంతి

## సిపిఐ ఎమ్మెల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ఘన నివాళి.

## బైక్ ర్యాలీ నిర్వహించిన ఆ పార్టీ శ్రేణులు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఏలేశ్వరం. లింగంపర్తి. పరిమితడక. జై అన్నవరం. గ్రామాల లో ఉన్న ఆయన విగ్రహాలకు నివాళులర్పిస్తూ సిపిఐ(ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వంలో ఏలేశ్వరం నుండి లింగంపర్తి వరకు మోటార్ సైకిల్ ర్యాలీ గా వెళ్లిసిపిఐ ఎంఎల్. వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి

కోసిరెడ్డి గణేశ్వరరావు పిలుపుమేరకు ఈ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు 101 వ. వర్ధంతి సందర్భంగా. అయిన త్యాగాల. చరిత్రను ఒకసారి స్మరించుకుందాం..మన్యంలో గిరిజనుల పై దోపిడీలు. అరికట్టి.. బ్రిటిష్ తెల్ల దొరలు పై. దేశం ప్రజల విముక్తి కోసం. అతి చిన్న వయసులో. మన్యం ప్రజలను చైతన్యవంతులను చేసి. చింతపల్లి అన్నవరం కేడీపేట రాజువమ్మంగి అడ్డతీగల పోలీస్ స్టేషన్ల పై దాడి చేసి వారి వద్ద నుండి బహిరంగంగా తుపాకులు తీసుకుని భారత జాతి పౌరుషాన్ని చూపించిన మన విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజుఅన్నారు. ఆనాటి సాయుధ పోరాటం. మన్యం ఆదివాసీ ప్రజలకు విముక్తి చేసిన. నేటికీ కూడా. మన్యంలో దుర్మార్గ వలస పెత్తం దారులు. పాలకులు కలసి మన్యం సంపదను కాదు దోసుకుని పోవుటకు ఖనిజసంపదలపై. నక్సలైట్ల పేరుతో ఆదివాసీ ప్రాంతాల అడవిలో రక్తపాతం జరుగుతూనే ఉంది మే 7.1924.. బ్రిటిష్ తెల్ల దొరలు. విశాఖ జిల్లా. కోయ్యూరు మండలం. మంప గ్రామం. బావి వద్ద స్నానం చేయుటకు వచ్చిన. సీతారామరాజుని. పట్టుకుని. చిత్రహింసలకు గురి చేసి. చెట్టుకి కట్టి అతి దారుణంగా తుపాకీతో కాల్చి చంపిన బ్రిటిష్ తెల్లమొకలు.. మన వీరుడు నేలపొడిగిన మన జాతి పౌరుషాన్ని వీర మరణంతో నిలబెట్టాడు. అంటూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ యువకులు బైక్ ర్యాలీగా ఏలేశ్వరం వినోద్ మిశ్రానగర్ లో వై. ఆర్.సీ వద్దా ,లింగంపర్తి. నంది సెంటర్, తిమ్మాపురం వెళ్ళు రోడ్, వద్దా పరిమితడక జే అన్నవరం గ్రామాలలో అల్లూరి సీతారా మరాజు విగ్రహాలకు నివాళులర్పిస్తూ. 25 మోటార్ సైకిల్. బైక్ ర్యాలీగా వెళ్లి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం. యువజన సంఘం నాయకత్వంలో కందుల క్రాంతి కుమార్ రెడ్డి ఆనంద్ పాల్ కందుల కృపా ప్రసాద్ సందక ప్రసాద్ గోనాపు సాయి కొంతం రాజు కంబాల బాలయ్య కోన గంగాధర్ పందిరి ధర్మరాజు పందిరి సుబ్బారావు గుమ్మడి రాజు నాగులపల్లి సంకురు మశెర్పు రాజారావు,తదితరులు ఈకార్యక్రమం బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు

# మార్గాని భరత్ రామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం లోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమీపంలో మార్గాని భరత్ రామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం పలువురికి మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహానికి త్రాగు నీటి శుద్ధి కేంద్రం వితరణ

ప్రజా భూమి తొండూరు:



తొండూరు ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహమునకు తుషారికా సిన్హా గారు 50,000 రూపాయల విలువ గల త్రాగు నీటిశుద్ధి కేంద్రము వితరణగా అందించి వారి దాతృత్వాన్ని చాటుకొన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి యం. భరత్ కుమార్ రెడ్డిగారు వసతిగృహము సందర్శించిన సమయంలో విద్యార్థులు త్రాగు నీటి సమస్యతో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సమాజ సేవ చేయాలన్న తలంపుతో ఉన్న తుషారికా సిన్హా ద్వారా త్రాగు నీటిశుద్ధి కేంద్రము వితరణగా అందించడం జరిగినది.తుషారికా సిన్హా దాతృత్వాన్ని పలువురు అభినందించడం జరిగినదిఈ కార్యక్రమం నందు పులివెందుల డివిజన్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.నాగేంద్ర రాజు, మరియు వసతిగృహ సంక్షేమ అధికారి యస్.ఉమర్ ఫరూక్, వసతి గృహ సిబ్బంది పాల్గొని ప్రత్యేక ధన్య వాదములు తెలియజేయడం జరిగినది.

## అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పది

### మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి





ప్రజాభూమి పోరుమామిళ్ల:

అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పది అని మాజీ ఆప్కాస్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠం బలిజ కాపు తెలగ అన్నదాన సత్రం లో ఆప్కోస్ మాజీరాష్ట్ర డైరెక్టర్ సెట్టెం డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పోరుమామిళ్ల బలిజ సంఘం వారు అన్నదానం చేయు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానమే గొప్పదని, బ్రహ్మంగారిమఠం ఆరాధన ఉత్సవాలలో అన్నదానం చేయడం బృహత్కార్యమన్నారు. 1982లో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తండ్రి డాక్టర్ ప్రసాద్ అన్నదాన సత్రం ఏర్పాట్లు ఎంతో కృషి చేశారని ఆయన సేవలు ఎప్పుడు మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి శ్రీరాములు, ఉపాధ్యక్షుడు ధర్మిశెట్టి అశోక్, జి టి ఓబులేసు, కే వెంకట రమణయ్య, కొప్పుకొండ వెంకటరామయ్య, కార్యదర్శి బొల్లు రామమోహన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచర్ ప్రసాద్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వీధిలో మురికి నీరు పట్టించుకోని అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల నడిబొడ్డున బ్రాహ్మణ వీధికి పోయే దారిలో సచివాలయాలకు, శివాలయంకు, పశువుల ఆసుపత్రి, అంగన్వాడి జెడ్పీ స్కూల్స్ దారిలో మురికినీరు నిలువ ఉండడంవల్ల స్థానిక ప్రజలు భయాందోళనతో ఉన్నారు దీనికి తోడు వర్షాభావం వల్ల మురికినీరు నిలిచిపోయి అంటి రోగాలు ఎలా దరిచేరుతాయోనని భయాందోళనతో ఉన్న ప్రజలు. నెల రోజుల నుంచి ఇలా నిలిచిపోయిన మురికి నీటిని అందరూ ప్రముఖులు చూస్తూ చూడనట్టు పోతున్నారు తప్ప. పట్టించుకున్న నాధుడే లేడు కనీసం ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకొని అధికారులు అక్కడ ఉన్న కాలువను క్లీన్ చేసి ఇసుక కంకరణ పక్కకు తొలగించి ప్రజలకు అనుకూలంగా చేయగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

## మృతి చెందిన లక్ష్మమ్మకి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దగ్లయ్య తల్లి లక్ష్మమ్మ రోడ్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వెంటనే వారి నివాసానికి చేరుకుని లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం దగ్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, టేకురుపేట సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి, గాజులపల్లి రవిచంద్రరెడ్డి, పుల్లారెడ్డి, సురేంద్రారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ సర్పంచ్ సుధాకర్ ని సన్మానించిన బలిజ, కాపు అన్నదాన సత్ర కమిటీ నిర్వాహకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బ్రహ్మంగారిమఠం శ్రీకృష్ణదేవరాయ బలిజ,కాపు తెలగ, అన్నదాన సత్రం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఆయనను కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పోరుమామిళ్ల బలిజ సంఘం తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్ నాయుడు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో పైప్లైన్ మరమ్మత్తు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక చింతలమడుగుపల్లి క్రాస్ రోడ్డు వద్ద పైప్లైన్ పగిలి మంచినీరు, మురికి నీరు కలుషితం అవుతుందని ఆ ప్రాంత ప్రజలు సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే పులివెందుల నుంచి కంప్రెసర్ తెప్పించి మరమ్మత్తు చేయించారు. అందుకు ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లిన వార్డు సభ్యుడు సునిల్ ని ప్రజలు అభినందించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి వారి 21 వ సప్తాహ మహోత్సవం

### వంచవృషభ రాజుల బండ లాగుడు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల నాయకులు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలం దిరసవంచ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి వారి 21 వ సప్తాహ మహోత్సవం ను గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సప్తాహ మహోత్సవం కు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఎద్దులు పందెం ను మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మరియు మండల నాయకులు ప్రారంభించడం జరిగిందిఈ ఎద్దుల పందెం కుమొదటి బహుమతి గా 40,016 చెన్నుపల్లి సుబ్బారెడ్డి బి మఠం మండల టిడిపి అధ్యక్షులు రెండవ బహుమతి గా 30,016 ఎల్లటూరి సాంబశివరెడ్డి, పూజ శివయ్యమూడవ బహుమతి గా 20,016 కాణాల మల్లిఖార్జున రెడ్డి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల టిడిపి అధ్యక్షుడు లక్ష్మీ రెడ్డి గారు మరియు బి మఠం మండల టిడిపి నాయకులు చెన్నారెడ్డి ,మేకల సుధాకర్, నాగయ్య, గంగరాజు ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మెరుగైన ఫలితాలు సాధించడం హర్షణీయం : సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయ స్వామి

ప్రజాభూమి, పులివెందుల



పదోతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పులివెందులకు చెందిన ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మ కృషి అభినందనీయ మని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి,కమీషనర్ లావణ్య లు పేర్కొన్నారు.బుధవారం అమరావతిలోని తుమ్మల పల్లె కళా క్షేత్రంలో పదోతరగతిలో జిల్లాలోనే మంచి మార్కులు సాధించిన ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థి ఎ. శ్రీ బిందులతను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య లు ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని, షీల్డ్ అంద జేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహా ల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పా రు. పదవ తరగతిలో అందరూ గర్వించదగ్గ ఫలితాలు పులివెందుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ప్రణాళిక బద్దంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల కు ఉచిత పుస్తకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతమ్మ,ఎఎస్ డబ్యూ రామాంజ నేయులు, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మలను మంత్రి, కమీషనర్ అభినందించారు.

## ఆధార్ సేవలు అందుబాటులోకి తేవాలి- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ఆధార్ సేవలను అందుబాటులోకి తేవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అధికారులను కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు ఆధార్ సేవలు అందడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి అని, గత కొంత కాలంగా ఆధార్ సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పులు, చేర్పుల కోసం పులివెందుల, కడప ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. గతంలో రెండు ఆధార్ కేంద్రాలు ఉండేవని, అవి పని చేయక పోవడంతో మరమ్మతులకు పంపినట్లు అధికారులు చెబుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై గత ఆరునెల్ల క్రితం ఎంపిడిఓకీ వినతిపత్రం అందజేశామన్నారు. మూడు వారాల పాటు సేవలు అందించి అందించారన్నారు. ఆ తర్వాత సేవలు అందుబాటులో లేవన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యం- పదిలో టాపర్ గా నిలిచిన విధ్యార్థి జస్వంత్ రెడ్డి

### - కలెక్టర్, ఎస్పీ, డిఇఓలచే ప్రశంస పత్రం

ప్రజాభూమి, వేంపల్లె



విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్న, పెద్దల పట్ల వినయ విధేయత చూపాలన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని వేంపల్లె మండల విద్యాశాఖ అధికారులు బేబి, స్టాలిన్ ఐజాక్ లు వెల్లడించారు. ఇటీవల విడుదల్కైన పదోతరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని రామిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రుద్ర.గంగా జస్వంత్ రెడ్డి 592 మార్కులతో టాపర్ గా నిలిచాడు. టాప్ టెన్ విద్యారత్నాల్లో ఐదో స్థానం సంపాదించి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ అశోక్ కుమార్, విద్యాశాఖాధికారి షంషుద్దీన్ ల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా స్థానిక ఎంఇఓలు బేబి, స్టాలిన్ ఐజాక్ లు ఆ విధ్యార్థిని అభినందించారు. అలాగే హెచ్ ఎం నాగ ఆంజనేయులను కృతజ్ఞత తెలిపి, అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరచి మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. క్రమ శిక్షణ, పట్టు దలతో ఎదైనా సాధించ గలమని, ఆ విధ్యార్థి ప్రతిభే అందుకు నిదర్శనం అన్నారు. చదువులతో తమ భవిష్యత్ ని మైరుగ్గా రూపొందిం చవచ్చని, తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసేం దుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ భాషా

ప్రజాభూమి, పులివెందుల



ఇంచార్జ్ ఆర్డీవో గా పనిచేస్తున్న చిన్నయ్య పులివెం దుల ఆర్డిఓ గా బుధవారం పూర్తి బాధ్యతలు చేపట్టడంతో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహ బూబ్ బాషా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వలి, తెలుగుదేశం నాయకుడు గంగాధర్ రెడ్డి లు ఆయన కార్యాలయం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలవతో,పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్య లు,ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిం పజేయాలని ఆయన కోరారు.

## ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కీ డాక్టరేట్

### - లోడ్ బాలెన్సింగ్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ పైన పరిశోధన

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కేతినేని వినోద్ కుమార్ కీ డాక్టరేట్ లభించింది. లోడ్ బాలెన్సింగ్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ పైన ఆయన పరిశోధన చేశారు. దీంతో చెన్నై లోని వెల్స్ యూనివర్సిటీ ఈనెల 5న పిహెచ్ డి పట్టా పొందారు. ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్ లు అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి అమ్మవారి జయంతి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

శ్రీ వాసవి కనకా పరమేశ్వరి దేవస్థానం నందు శ్రీ వాసవి అమ్మవారి జయంతి సందర్భంగా బుధవారం అమ్మవారికి పంచామృతాభిషేకం మరియు అలంకరణ తీర్థ ప్రసాదం వితరణ సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు గుడి ఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విశ్వనాధుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడమైనది అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఒంటిమిట్ట ఎంపీడీవోగా గౌస్ బాషా బాధ్యతల స్వీకరణ

### ప్రజలకు అందుబాటులో ఉంటాను - గౌస్ బాషా

ప్రజా భూమి ఒంటిమిట్ట:



పదోన్నతిపై మదనపల్లిలో ఏవో గా పనిచేస్తున్న ఎస్. గౌస్ బాషా కడప జిల్లా ఒంటిమిట్ట మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల నూటికి నూరు శాతం ఉపయోగపడేలా అమలు చేస్తానని గౌస్ బాషా తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి ఆటంకాలు తలెత్తినా వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. మండలంలోని బడుగు, బలహీనవర్గాలకు ప్రభుత్వ పథకాల లబ్ధి సమయానుసారంగా అందేలా యథాశక్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గౌస్ బాషాను ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు సుబ్బారెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాల్లో ఏదైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ అజ్మతుల్లా,చెరువు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య, సుంకేసుల చౌడయ్య, కడప మౌలాలి,తదితరులు పాల్గొన్నారు. గౌస్ బాషాకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వాసవి మాత జయంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అమ్మవారిశాల నందు వాసవిమాత జయంతి సందర్భముగా అభిషేక మునకు హాజరు కావడమైనది, ఈ కార్యక్రమమునకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీ నారాయణ, వాసవి క్లబ్ ప్రెసిడెంట్: గాజులపల్లి ఆంజనేయ ప్రసాద్, వాసవి విజన్ క్లబ్ ఫౌండర్: వెలుగూరి వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ మాజీ సెక్రటరి: గోనుగుంట్ల మధుసూదన రావు, వాసవి క్లబ్ సీనియర్ నాయకులు: దోగుపర్తి బాబు మరి కొంతమంది వాసవియన్స్ కమిటీ వారు పాల్గొనడము జరిగినది, కుంకుమ పూజకు కుంకుమను పోలేపల్లి సాయి శ్రీనివాస్ సమర్పించడము జరిగినది.

## సివిల్స్ లో టాప్ ర్యాంక్ 151 సాధించి కలెక్టర్ గా ఎన్నికైన శ్రీకాంత్ రెడ్డిని సన్మానించిన వై ఎస్ ఆర్ సి పి నాయకులు

ప్రజాభూమి:బద్వేల్



సివిల్స్ లో టాప్ ర్యాంక్ (151) సాధించి కలెక్టర్ గా ఎన్నిక అయిన నెలటూరి శ్రీకాంత్ రెడ్డిని (నెలటూరి సుబ్బారెడ్డి కుమారుడు) మున్సిపల్ ఛైర్మెన్ ఆఫీస్ నందు బద్వేల్ ఎమ్మెల్యే సుధ ,ఎమ్మెల్సీ డి సి గోవిందరెడ్డి మునిసిపల్ ఛైర్మన్ రాజ గోపాల్ రెడ్డి ,బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ కల్లూరి రమణారెడ్డి,బద్దెల శ్యామ సుందర రెడ్డి ఘనంగా సన్మా నించారు.. వీరు మాట్లాడుతూ సివిల్స్ లో విజయం సాధించి కలెక్టర్ గా ఎన్నికైన సందర్బంగా మన కడప జిల్లా చేన్నూరు వాసిగా ఎన్నికైన సందర్బంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వై ఎస్ ఆర్ సి పి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## భక్తులకు అంబలి పంపిణీ

ప్రజా భూమి,తిరుపతి,



తిరుపతి ప్రజల ఇలవేల్పు భక్తుల కొంగుబంగారంగా విరాజల్లుతున్న తాతయ్య గుంట గంగమ్మ జాతర ప్రారంభమైంది. నగరంలో ఎక్కడ చూసినా పండగ వాతావరణం నెలకొంది. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి నిర్వహణలో బుధవారం భక్తులకు అంబలి పంపిణీ చేశారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ%శీ% హాజరై అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మకు ఎంతో ప్రీతికరమైన అంబలిని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేయడం వలన సర్వ పాపాలు తొలగిపోతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కే ఎన్ రాజా, హనుమంతరావు, మునియాదవ్, బుజ్జి బాబు సుబ్రహ్మణ్యం రెడ్డి, నానయఆచారి పాల్గొన్నారు.

## కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన కడప జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రజా భూమి తొండూరు:



వేవ్ పాత్ టెక్నాలజీస్ ట్రైనింగ్ డెవలప్మెంట్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని సిరిపిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తీర్నాతి పవన్ నాయుడు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కడప జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ వేర్ హౌస్ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి లు బుధవారం పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

## దామోదర సంజీవయ్య జయంతి, వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

### బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు జనుమాల నాగయ్య

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు జనుమాల నాగయ్య బుధవారంన ఒక ప్రకటనలో ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం తన జీవితాంతం కష్టపడిన వ్యక్తి దామోదర సంజీవయ్యఅనికొనియాడారు. దామోదర్ సంజీవయ్య నిరుపేద కుటుంబంలో పుట్టి తనకంటూ ఒక సొంత ఇల్లు కూడా లేకుండా నిరాడంబరమైన జీవితాన్ని గడిపారని తెలిపారు. అంది వచ్చిన అవకాశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మొట్టమొదటగా పెన్షన్లు ప్రారంభించిన ఘనతను దామోదర్ సంజీవయ్య దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టి అతి తక్కువ కాలం లో పేరుగాంచిన ముఖ్యమంత్రిగా నిలిచారని తెలిపారు. దళిత తొలి ముఖ్యమంత్రిగా ఆయన ఆ పదవికె వన్నెతెచ్చారనితెలిపారు..దామోదర సంజీవయ్య జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూచించారు.

## ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దు - సీఐ టి.నరసింహులు - ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



వాహనదారులు తమ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని సీఐ టి.నరసింహులు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. అలాగే సరైన పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిభందనలు తప్పక పాటించాలని, లేని పక్షంలో జరిమానా విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని, నిభందనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. రోడ్లపై తమ వాహనాన్ని పార్కింగ్ చేసి ట్రాఫిక్ అంతరాయం చేయకూడదని, ఈ విషయంపై అవగాహన చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు- పాల్గొన్న శ్రీ రమ్యానంద భారతి స్వామినీ

ప్రజాభూమి, తిరుపతి



తిరుపతి నగరానికి చెందిన ఆర్యవైశ్యులు నగరంలోని కొత్త వీధిలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు అమ్మవారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయము కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర ఉన్న శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ మంత్ర మహేశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామినీ వారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి వజ్రాలతో పొదిగిన తిలకం బొట్టు, పట్టు వస్త్రాలు ,సారె సమర్పించారు. ఈ సందర్భంగా మాతాజీ వారు నారీ ఏవ నారాయణీ, ఆ నారాయణి నారీ రూపంలో అప్పుడప్పుడు తన రూపాన్ని మానవాళి కి దర్శనము ఇస్తూ ఉంటుంది, ఆ విధముగా కారణజన్ములుగా జన్మించినటువంటి వారే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అని, ప్రతి నారీ కూడా ఒక నారాయణి అంటే దేవతతో సమానము. ప్రపంచవ్యాప్తంగా సంవత్సరంలో ఒకరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు, మన భారతదేశంలో ప్రతిరోజు ఏదో ఒక విధముగా దేవతలను ఆరాధన చేస్తుంటాము కనుక ప్రతిరోజు మనకు మహిళా దినోత్సవముతో సమానము అని అనుగ్రహభాషణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ విజయంతో ప్రపంచ దేశాలకు తెలిసిన భారత్ సత్తా

### ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చూసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



భారత సాయుధ బలగాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో భారత్ సత్తా ఏమిటో ప్రపంచానికి మరోసారి తెలిసిందని, ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఆయన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ , పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు దేశ ప్రజలందరినీ గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు. ఈ సమయం లో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలని ఆయన కోరారు. ఒక భారతీయ పౌరుడిగా,నేను ముందుగా మన సాయుధ దళాలకు బలంగా అండగా నిలుద్దాం అన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం భారత సైన్యం చేపట్టిన ఈ ధైర్యవంతమైన చర్య దేశ భద్రతకు నిదర్శనం అన్నారు. ఈ దాడు లు మన సైన్యం సామర్థ్యం, ధైర్యాన్ని ప్రపంచానికి స్పష్టంగా చాటాయి అన్నారు. మనమంతా ఒకే గొంతుకై, ఒకే స్వరం వినిపిద్దాం – జై హింద్! అని శాసనమండలి సభ్యులు పేర్కొన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ప్రజలెవరూ భయభ్రాంతు లకు గురికాకుండా, అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సాధారణ పౌరులకు హాని కలగకుండా దాడులు చేసిన భారత్ ఆర్మీకి ఆయన అభినందనలు తెలిపారు. భారత్ టెక్నాలజీ శక్తి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఏవైనా అనుమానా స్పద విషయాలు కనిపిస్తే వెంటనే పోలీసు విభాగా నికి సమాచారం అందించాలని సూచించారు.

## రైతన్నల సంక్షేమమే మా ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం,



మార్కాపురం వ్యక్తిగత వ్యవసాయ యంత్ర పరికరాలు 50 శాతం రాయితి తో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమం బుధవారం న మార్కాపురం మండలంలోని ఏ ఎమ్ సి మార్కెట్ యార్డ్ నందు జరిగింది. మార్కాపురంనియోజకవర్గం లోని మార్కాపురం,తర్లుపాడు, కొనకలమిట్ల,పొదిలి మండలాల లోని రైతులకు వ్యక్తిగత వ్యవసాయ యంత్ర పరికరాలు 50% రాయితీ పై మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులైన కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిగా విచ్చేసి పనిముట్లను,పచ్చిరొట్ట ఎరువులను పంపిణీ చేసి యున్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ గత సంవత్సర బడ్జెట్ 2024-2025 లో ఇచ్చిన బడ్జెట్ కు వ్యక్తిగత వ్యవసాయ యంత్ర పరికరాలు 4 మండలాల్లోని రైతులకు ప్రభుత్వం వారు 50%రాయితీపై ట్రాక్టర్ పనిముట్లు,తైవాన్ స్ప్రేయర్ లు మరియు పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందచేసి ఈ పనిముట్లు,విత్తనాలు రైతులకు రాబోయే ఖరీఫ్ కాలానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలియచేశారు. అలాగే రైతులకు ఈ సంవత్సరం ఖరీఫ్ కాలానికి పెట్టుబడి సాయం గా అన్నదాత సుఖీభవ పథకం14000౦6000 %జూఎ% కిసాన్ పథకం ద్వారా త్వరలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటదని తెలియచేశారు. మార్కాపురం మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ 50%రాయితీ పై 4 మండలాలలో 99 మంది రైతులకు సబ్సిడీపై పనిముట్లను ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలియచేశారు. అలాగే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగలు-పూర్తిధరక్వింటా12300/-,రైతువాట-6150/-జనములు-క్వింటా10900/-,రైతువాట-5450/- పిల్లిపెసర -క్వింటా 18000/- రైతువాట-9000/- 50%రాయితీపై ప్రతి గ్రామ ఆర్ ఎస్ కే ల నందు అందుబాటులో కలవు. రైతులందరు ఖచితంగా పచ్చిరొట్ట ఎరువులు పొలంలో వేసి పూత దశలో భూమిలో కలియదున్ను కోవటం వల్ల భూమిలో పోషకాలు మొక్కకి పెరుగుదలకు ఉపయోగ పడతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎ బాలాజీ నాయక్ 5 మండలాల వ్యవసాయ అధికారులు,ఏ ఎమ్ సి చైర్మెన్ 5 మండలాల ప్రజా ప్రతినిధులు,ఏ ఈ ఓ లు,వి ఏ ఏ లు,రైతులు పాల్గోన్నారు...

## ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి

ప్రజాభూమి, వేంపల్లె





స్థానిక పట్టణంలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో వాసవి మాతకు ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణతో పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నైవేద్యం, మంత్రపుష్పం, మహా మంగళహారతి, తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. అలాగే మూలవిరాట్ అమ్మవారికి తామర గింజలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన, లలితా సహస్రనామ స్తోత్తరాలు, వాసవి నామ అష్టోత్తర నామవలి పటించారు. మహిళలు అమ్మవారిని పల్లకిపై కూర్చబెట్టి ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం వాసవి మాతకు సహస్ర దీపాలంకరణ, ఊంజల సేవ పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శాశ్వత ఉభయదారులచే పూజా కార్యాక్రమాలు, అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హరినాథ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పోషకాహారం వ్యక్తిగత శుభ్రత పై అవగాహన సదస్సు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి గ్రామపంచాయతీ పరిధిలోని కావమ్మ గుడి వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు 104 సెషన్ నందు ప్రజలకు వడ దెబ్బ, పోషకాహారం, వ్యక్తిగత శుభ్రత తదితర విషయాల పై, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి విచ్చేసిన, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ వడ దెబ్బ పై ప్రజల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నందువలన , వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంల వరకు, ఎండ కు తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంలలోపే చూసుకోవాలని,బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే మాంసాహారం తగ్గించి,శాఖాహారం అధికం గా తీసుకోవాలన్నారు. పుచ్చకాయలు, దోస కాయలు వంటి శరీరానికి చలువ చేసే పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే మంచిదన్నారు. పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే, అటువంటి వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి, ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని, వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్య.క్రమంలో 104 వైద్యాధికారి డాక్టర్ శిరీష, హెల్త్ సూపర్ వైజర్ శ్యామల, గుర్రమ్మ, వెంకట రమణ, పావని ఆరోగ్య కార్యకర్తలు, సావిత్రి, రాజేశ్వరి, శశికళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తులకు అసౌకర్యం కలగకుండా శ్రీ గంగమ్మ దర్శనంః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..!

ప్రజాభూమి,చంద్రగిరి:(తిరుపతి)

తాతయ్యగుంట శ్రీ గంగమ్మ జాతర వైభవంగా ప్రారంభమైయ్యాయి. చాటింపు తరువాత బుధవారం భక్తులు భైరాగి వేషంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఆలయ అధికారులు, ఉత్సవకమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. భైరాగి వేషం వేసుకున్న పిల్లల కోరిక మేరకు, వాళ్ళతో ఎమ్మెల్యే ఫోటో దిగారు. భక్తులకు మెరుగైన దర్శనం కల్పించడమే, తమ మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సామాన్యులకు శీఘ్రగతిన దర్శనం కల్పించడంతో పాటు, ప్రత్యేక దర్శనం చేసుకునే వారికి ప్రత్యేకంగా, క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మొదటి రోజు పదివేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆయన చెప్పారు. గురువారం బండ వేషంతో అమ్మవారిని భక్తులు మొక్కులు తీర్చుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677